S.Ch.V.P.M.R.Govt Degree College
Ganapavaram Eluru District, A.P. 534198
&
DRG Govt. Degree College
Tadepalligudem West Godavari Dt,AP PIN-534166

# తొలకరి




## College E-magazine

## APRIL-2023

# Cheif Editors

## Dr.P.Nirmala Kumari

## Dr.M.Syam Bab

# Editors

## Dr.G.Venkata Ramana

## Dr.S.Goplaiah

# Sub Editors

**Peethala Satya**
**Alekhya**
**Sumathi**
**Angel**
**Kirla Pallavi**
**Kakanjali**
**SharonKeerthana**
**Dayamani**
**Jyothi**
**Maheswari**
**Renuka**
**Hemalatha**
**Vijaya Jyothi**
**KanaKanjali**
**Jyotshnasri**
**Siri**
**Harika**
**Ch.Vijaya Jyothi**

# ముందు మాట

**"ఒక పాఠకుడు చనిపోయే ముందు వెయ్యి జీవితాలను జీవిస్తాడు. ఎప్పుడూ చదవని మనిషి ఒక్కడే జీవిస్తాడు. -జార్జ్ మార్టిన్ అంటారు .**

**విద్యార్థి అయినా నిత్య విద్యార్థి అయినా తప్పకుండా చదవాల్సిందే . అందుకే "కష్టపడి చదవొద్దు ఇష్టపడి చదవండి" నంటూ బి. నాగ వాసంతి , II B. SC BZC మొదటి వ్యాసం రాశారు.** పట్టాభిరామ్ గారు చదువుకునే రోజుల్లో చాలా ఏవరేజ్ స్టూడెంటనీ, తెలివి అందరి సొత్తు కాదని గట్టిగా నమ్మినవారనీ . తెలివైన వారు గొప్పవారిలోనే ఉంటారని, తెలివైన వారంతా వేరే విధంగా పెరుగుతుంటారని, ఈయన లాంటి ఏవరేజ్ స్టూడెంట్ కి ఆలోచించడం కూడా వేస్టని భావించేవారనీ లోతైన ఆలోచనల్ని చేసెట్టు వాసంతి పట్టాభిరమ్ నీ అతని పుస్తకాన్ని విశ్లేషించారు.

**వళ్ళంపాటి వెంకట సుబ్బయ్య కథా శిల్పం పుస్తకాన్ని రాస్తూ** ఇది కథా చరిత్ర కాదనీ , కథా వస్తువుకు శిల్పానికి వాటి మధ్య ఉండవలసిన సంబంధాన్ని గురించి ,తెలుగు కథ రచయితల అధ్యయనానికి దోహదం చేస్తుందన్న ఉద్దేశంతో పాశ్చాత్య కదా పరిణామాన్ని గురించి **టి నాగేశ్వరి , II B. SC BZC చాలా చక్కగా వివరించారు.**

**'అమ్మ నానీలు'అనే నానీల పూస్తకాన్ని గురించి లీల అమ్మ హృదయంతో నిండి పోయిన మాటల్నే రాశారు .ఇందులో** అమ్మా–మాబాల్యం,అమ్మ – కష్టాలకాపురం, అమ్మ – భక్తి, అమ్మధీరత్వం, అమ్మ – అక్క,అమ్మ ఆఖరి ప్రస్థానం, అమ్మ – ఇప్పటికీ అనే ఏడు అధ్యాయాల్లో అమ్మ ప్రేమను గురించి అద్భుతంగా విశదీకరించారు.

**ప్రపంచ పుస్తక దినోత్సవం** "నేను పుస్తకాలు లేకుండా జీవించలేను." –థామస్ జెఫెర్సన్ లాంటి ఎందరో మహానుభావులు చెప్పిన మాటల్ని **డా.గంటా వెంకట రావు సేకరణ చేసి కూర్చారు.**

**షాయర్నాబ్ అనే ఉస్తకాన్ని ఆశారాజు రాశారు. దీనిపై సౌమ్య మంచి సమీక్షను అందించారు. ఆశారాజు** పుట్టింది దిగువ మధ్యతరగతి కుటుంబంలో. పెరిగిందీ, తిరిగిందీ హైదరాబాద్ పరిసరాలలో. పడిందీ, లేచిందీ ఈ పురాతన గల్లీల సౌందర్యంలో ఓడిందీ, గెలిచిందీ పాతబస్తీ నగీషాలలో. చదివింది లా గ్రాడ్యుయేషన్ ఉద్యోగం చేసింది ఒక కేంద్ర ప్రభుత్వకార్యాలయంలో కవిత్వం రాయడం తప్ప మరో ప్రక్రియ రాదు! మనుషులను ప్రేమించడం తప్ప ఇంకో విద్య తెలియని ఆశారాజుని అద్భుతంగా ఆవిష్కరించింది సౌమ్య.

**ఆధునిక కవితా ఎర్ర బావుటా శ్రీ శ్రీ అని శ్రీశ్రీ కవితా విప్లవాన్ని గురించి డా.గుండ్లూరు వెంకట రమణ వివరించారు.**శ్రీ శ్రీ ప్రముఖ తెలుగు కవి. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ప్రసిద్ధుడు. ఆయన హేతువాది, నాస్తికుడు. మహాప్రస్థానం అతని రచనల్లో ప్రసిద్ధమైనది.

**సమాజంలో వస్తున్న వేగవంతమైన మార్పుల్ని విద్యార్థులు అర్థం చేసుకుని దానికి తగిన వేగంతో పరుగెత్తకపోయినా కనీసం నడవాలని కోరుతూ .....**

**-సంపాదకులు**

## విషయ సూచిక

**1.నాకు నచ్చిన పుస్తకం “కష్టపడి చదవొద్దు ఇష్టపడి చదవండి”డా.బి.వి.పట్టాభిరామ్** **5**

By బి. నాగ వాసంతి , II B. SC BZC

శ్రీ చింతలపాటి వర ప్రసాదమూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గణపవరం,ఏలూరు జిల్లా,ఆంధ్ర ప్రదేశ్. PIN – 534198

**2.నేను చదివిన పుస్తకం “కథా శిల్పం- వల్లంపాటి వెంకట సుబ్బయ్య”** **18**

టి నాగేశ్వరి , II B. SC BZC

శ్రీచింతల పాటి వర ప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గణపవరం,ఏలూరు జిల్లా,ఆంధ్ర ప్రదేశ్. PIN – 534198

**3.అమ్మ హృదయంతో నిండి పోయిన అమ్మ నానీలు** **29**

లీల డిగ్రీ మొదటి సంవత్సరం

డి.ఆర్. జిప్రభుత్వ కళాశాల తాడేపల్లి గూడెం

**4. ప్రపంచ పుస్తక దినోత్సవం** **31**

సేకరణ డా.గంటా వెంకట రావు

సంఘ సంక్షేమ కృషి అధ్యాపకులు

శ్రీ చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గణపవరం పశ్చిమ గోదావరి జిల్లా AP-534198

**5.షాయర్షాబ్** **34**

సౌమ్య, 1 BHC

డి.అర్.జి ప్రభుత్వ కళాశాల తాడేపల్లి గూడెం

**6.ఆధునిక కవితా ఎర్ర బావుటా శ్రీ శ్రీ** **38**

సేకరణ డా.గుండ్లూరు వెంకట రమణ తెలుగు అధ్యాపకులు

శ్రీ చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గణపవరం పశ్చిమ గోదావరి జిల్లా AP-534198

నాకు నచ్చిన పుస్తకం

# "కష్ట పడి చదవొద్దు ఇష్టపడి చదవండి"- డా.బి.వి.పట్టాభిరామ్

By బి. నాగ వాసంతి , II B. SC BZC
శ్రీచింతలపాటి వరప్రసాదమూర్తి రాజుప్రభుత్వ డిగ్రీ కళాశాల
గణపవరం,ఏలూరు జిల్లా,ఆంధ్ర ప్రదేశ్. PIN – 534198

ఈ పుస్తకంలో –

1) కష్టపడి చదవొద్దు
2) చదువుకి సక్సెస్ ఫార్ములా
3) రీడింగ్ టెక్నిక్స్
4) మనసుంటే మార్గాలెన్నో
5) ఏకాగ్రత పెంచుకోవటం ఎలా
6) చదువుకి ఎంత ఏకాగ్రత కావాలి
7) విజయానికి ఆయువుపట్టు
8) వికటిస్తున్న ఐదు ' సి' లు
9) పాఠాలు చదవటానికి పాతిక సూచనలు
10) ఇష్టమైతే అన్నీ జ్ఞాపకం
11) అర్థంలేని భయాలు వద్దు
12) దిద్దేవారికి ఒక పద్ధతి ఉంది
13) మీ సెంటరింగ్ సరిచేసుకోండి
14) స్నేహాలు మోహాలుగామారనివ్వకండి
15) మీ సత్తా చూపండి
16) మీ కలలను సాకారం చేసుకోండి

–అనే కొన్నివిషయ సూచికలు ఉన్నాయి. వాటిలో నేను తీసుకొన్నవి. 1) చదువుకి సక్సెస్ ఫార్ములా, 2) మనసుంటే మార్గాలెన్నో, 3) వికటిస్తున్న 5 "సీ"లు,4) ఇష్టమైతే అన్ని జ్ఞాపకం.

**ముందుమాట:–**

పట్టాభిరామ్ గారు చదువుకునే రోజుల్లో చాలా ఏవరేజ్ స్టూడెంట్. తెలివి అందరి సొత్తు కాదని గట్టిగా నమ్మినవారు. తెలివైన వారు గొప్పవారిలోనే ఉంటారని, తెలివైన వారంతా వేరే విధంగా పెరుగుతుంటారని, ఇయన లాంటి ఏవరేజ్ స్టూడెంట్ కి ఆలోచించడం కూడా వేస్ట్ అని భావించేవారు.

పట్టాభి రామ్ గారి తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లు తిరిగారు. ఈయన తండ్రి నిజాయితీకి మారు పేరు.బహుసంతానంకూడా. కావున పెద్ద పెద్ద స్కూళ్ళలో చదివించలేకపోయారు . ఏ ఊరెళ్తే ఆ ఉర్లో మునిసిపల్ బడిలో లేద జిల్లా పరిషత్ బడిలో చదువుకున్నారు. అలాగ నెల్లూరు, కర్నూలు,రామచంద్రపురం, హైదరాబాద్, కాకినాడలో చదువుకున్నారు.

ఆ రోజుల్లో కొన్ని స్కూళ్లలో ఒక్కో సబ్జెక్టుకి ఒక్కో టీచర్ ఉండేవాడు కారు. సైన్స్ టీచర్ లెక్కలు చెప్పడం, హిందీ టీచర్ డ్రాయింగ్ నేర్పడం అలాగా ఉండేవారు. పట్టాభిరామ్ అమీర్పేట్ లో ప్రభుత్వ పాఠశాలలో 8వతరగతి చదువుకునేటప్పుడు ,ఈయన నాన్నగారు తనని ఇంగ్లీష్ మీడియం లో చదవమని చెప్పి మరొక స్కూల్లో చేర్పించారు. కానీ అక్కడ పిల్లలందరూ ఇంగ్లీష్ మాట్లాడుతుంటే ఈయన బెదిరిపోయారు.

"ఇవేవో ఏంటో పెద్ద చదువులులాగా ఉన్నాయి, అయినా ఈ ఇంగ్లీష్ మనకెందుకు ? ఇవన్నీ బాగా తెలివైన వారికే పనికొస్తాయి, గానీ నాలాంటి ఏవరేజ్వాడికి అవసరం ఏమి" అనుకున్నారు. వాళ్ల అన్నయ్యకి ఆ స్కూల్ కి వెళ్ళనని చెప్పేసారు, కానీ నువ్వేమైనా సరే వెళ్లాలి అని అన్నారు "తనకి ఇంగ్లీష్ అంటే భయం"అని అన్నారు. అయినా తప్పక వెళ్లాల్సిందే అని బాగాతిట్టి, బెదిరించారు అయినా ఒప్పుకోలేదు."చదువు మానేస్తాను" అని చెప్పేసరికి చివరికి మళ్ళీ ఆ ప్రభుత్వ స్కూల్లోనే తెలుగు మీడియంలో చేర్పించారు.

పట్టాభిరామ్ గారు ఒక విషయం చెప్పారు" తెలివితేటలు అందరికీ ఉండవు. ఈయన లాంటి ఆవరేజ్ స్టూడెంట్కి అస్సలు ఉండవు" అనే అభిప్రాయం ఎప్పుడూ తనలో ఉండేది. కానీ ఆ రోజుల్లో ఒక టీచర్ గనుక వచ్చి తనతో తెలివితేటలు "అందరు సొత్తు"అనే మాట చెప్పి ఉంటే తనలో ఉన్న పిరికితనం పోయి ధైర్యం కలిగి ఉండేది. ఈయన ఆలోచన కూడా మార్చుకునే వాడేమో. ఇలాగా ధైర్యం చెప్పే టీచర్లు లేకే చాలామంది విద్యార్థులు వాళ్లలో చింతిస్తూ,వాళ్లకంటే పిరికివారు,ఏవరేజ్ స్టూడెంట్స్ లేరని బాధపడుతూ ఉండేవారు.

రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు జిల్లా పరిషత్ స్కూల్లో ఈయనా చదువుతూ ఉండగా ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి అనే టీచర్ ఉండేవారు. ఆయన గొప్ప కవి, పండితుడు కూడా. తెలుగు,సంస్కృతం భాషల్లో దిట్ట. ఒక రోజున ఆ టీచర్ పాఠం చెబుతూ "పుట్టుకతో ఎవరూ మేధావులుగా, మూర్ఖులుగా పుట్టరు. తెలివితేటలు ప్రతివారికీఉంటాయి. వాటిని అభివృద్ధి చేసుకుంటేనే అదృష్టవంతులు అవుతారు. మీరు ప్రయత్నం చేస్తే ఆ కోవాలోకి చేరవచ్చు. మీలో ఎంతమంది అలా కావాలనుకుంటున్నారు? చేతులెత్తండి" అని అందరినీ అడిగారు. అప్పుడు ఈయన తనకి తెలివితేటలు లేవని తెలిసి కూడా వాటికోసం తెలుసుకుంటే మంచిదే కదా అనుకోని ఈయనకు తెలియకుండానే చేయ పైకి లేపారు ,అతనితో పాటు కొంతమంది కూడా చేతులెత్తారు.

ఆ నిమిషంలో ఈయనకి ధైర్యం తెలియని విశ్వాసం వచ్చింది. ఆ వెంటనే హనుమచ్ఛాస్త్రి గారు "తథాస్తు. అని మీరంతా అద్భుతాలు చేయగలరని చెప్పి. కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పారు.
అవి ఏమిటంటే,స్టాన్ఫోర్డు అనే విశ్వవిద్యాలయంలో చేసిన కొన్ని పరిశోధనలు తెలివైన వారు తమ మైండ్ పవర్ ని 10 శాతం ఉపయోగించుకుంటారని తెలిపారు మెదడులో ఉండే నియోకార్టేక్స్ అనే ఆలోచించే భాగం చాలా గుర్తుంచుకో గలదు అని అలాగే ఎవరు ఆ ప్రయత్నం చేయట్లేదు, తెలివైన వారు 6నుంచి 10 శాతం ఐన్స్టీన్ లాంటివాళ్ళు 10 నుంచి 15 వాడుకుంటున్నారని చెప్పారు.

ఆ విషయం చెప్పగానే పట్టాభిరామ్ గారు దిగ్భ్రమ పరిచింది. ఎలాగో తెలియకుండా చెయ్యతారు కాబట్టి, మైండ్ పవర్ ను కనీసం 10 దాకా లాగాలని ప్రయత్నం చేయాలనుకున్నారు. అప్పుడు వెంటనే లేచి "మాస్టారు అలా పెంచాలంటే ఏం చేయాలి?" అని అడిగారు. దానికి ఆ గురువుగారు" ఒరేయ్ చదివేటప్పుడు **ఇష్టపడి చదువు కష్టపడి చదవకు"** అని చెప్పారు. ఆ డైలాగు వినినా పట్టాభిరామ్ గారు ఎంతో ఇష్టపడి చదివి,ఎన్నో ప్రయత్నాలు చేసి మంచి స్థాయికి చేరారు. అలాగే ఎప్పుడో చెప్పినా తన మాస్టర్ డైలాగ్ ని ఇప్పుడు ఈ కథ సంపుటికి మంచి పేరు పెట్టారు.
వీధి బడిలో చదివిన, కాన్వెంటులో చదివిన ఇష్టపడి చదివితే ఆకాశమే మీ హద్దు.

ఈ భూమిపై పుట్టిన ప్రతి మానవునికి అర్హత ఉంది, అలాగే అవకాశం కూడా ఉంది. అది నేటి

విద్యార్థుల్లోకం గుర్తించుకోవాలి. ఈ పుస్తకంలో పట్టాభిరామ్ గారు తనకు అనుభవంలోకి వచ్చినవి అలాగే తన స్వయంగా,అనుభవించినవి వేరే వాళ్ళని కలిసినప్పుడు తను తెలుసుకున్నవి ఎంతో ఆహ్లాదంగా రాశారు. కష్టపడి చదవొద్దు ఇష్టపడి చదవండి అనే ఈ అద్భుతమైన పుస్తకంలో నేను కొన్ని విషయ సూచికలను ఎంచుకున్నాను.వాటిలో

**చదువుకి సక్సెస్ ఫార్ములా :-**

1965నుండి 1995దాకా ఈయన అమలాపురం నుండి అమెరికా వరకు ఉన్న అన్ని ముఖ్య పట్టణాల్లో మేజిక్ ప్రదర్శనలు చేసేవారు. ఆ మ్యాజిక్స్ సందర్భంగా ఈయన ఎందరో మేధావులను,రాజకీయ,నాయకులను, గృహిణులను, పారిశ్రామికవేత్తలను, విద్యార్థినీ విద్యార్థులను కలిసేవారు. ఈయన ప్రదర్శన చేసేటప్పుడు అది బాగుందో,లేదో లేదంటే ఇంకా ఇంప్రూవ్ చేయాలో, మ్యాజిక్ అనేది ఒక క్షుద్ర విద్య కాబట్టిదాన్ని విడిచేయాలనివాళ్లకి తోచిన సలహాలు ఇచ్చేవారు. పట్టాభి రాము గారు ఇలాగా మ్యాజిక్ ప్రదర్శనలు చేస్తుండగా ఒక మర్చిపోలేని సంఘటన వారికి జరిగింది.

1983లో తెలుగు సంఘం ఆధ్వర్యంలో వాషింగ్టన్ లో ఒక ప్రదర్శన చేశారు అప్పుడు బొమ్మలు శాస్త్రి గారు అధ్యక్షులుగా ఆయన వీరిని పరిచయం చేస్తూ."పట్టాభిరామ్ కొన్ని అద్భుత ప్రదర్శనలు చేస్తారు ..అలా చేస్తారు, ఇది చేస్తారు, అది చేస్తారు అనే తనపై ఉన్న అభిప్రాయాన్ని చెప్పారు.

ప్రదర్శన అయ్యాక ఒక 10 ఏళ్ల అబ్బాయి పట్టాభిరామ్ గారి దగ్గరకు వచ్చి "అంకుల్ మీరు ఎన్నో పావురాలు, సృష్టించారు అలాగే మాయం చేశారు, గాలిలోంచి నాణాలు తీశారు, నగలు సృష్టించారు. మనిషిని ముక్కలు చేసి అతికించారు కూడా. కళ్ళకు గంతలు కట్టుకొని బోర్డుమీదవి ఉన్నవి అన్ని చదివారు, అలాగే చివరకు ప్రేక్షకుల మనసులో ఏమనుకుంటున్నారో కూడా మీరు చెప్పారు ,కానీ ఇవన్నీ పక్కన పెట్టండి నాకు ప్రశ్న మిమ్మల్ని అడగాలని ఉంది "స్టూడెంట్స్ చాలా బాగా చదవడానికి మీ వద్ద ఏదైనా ఒక "మ్యాజిక్ ఫార్ములా"ఉందా? అది చెప్పండి. మీరు చేసిన కొన్ని మ్యాజిక్కులు కొన్ని నాకు వచ్చు. నాకు చదువుకి సంబంధించిన మ్యాజిక్కు ఏదైనా ఉంటే చెప్పండి" అని అడిగాడు.

ఆ నిమిషంలో పట్టాభిరామ్ గారు నవ్వుతూ ఏదో చెప్పి పంపేశారు కానీ ఆ విషయం గురించి అంతగా ఆలోచించలేదు, పట్టించుకోలేదు కూడా. కానీ రాను రాను చాలా మంచి విద్యార్థులు అలాంటివి అడుగుతుంటే ఆలోచించ సాగారు.

ఆ ప్రశ్న కేవలంపాఠశాల విద్యార్థులే కాకుండా ,కాలేజీ విద్యార్థులు, అలాగే చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ,పెద్ద ఉద్యోగాల కోసం ఎంట్రన్స్ పరీక్షలు రాసే వారు కూడా ఆ ప్రశ్న గురించి అడుగుతుంటే తీవ్రంగా ఆలోచించారు. ఈయన పి.హెచ్.డి.కి ప్రిపేరవుతుంటే తనకి కూడా ఇలాంటి సమస్య వచ్చింది,ఎలాగైన ఆ ఫార్ములాని కనిపెట్టాలి అనుకొని దానిని తయారుచేశారు. అదే ఇది.

**లక్ కాదు, లక్ష్యం ముఖ్యం:-**

మనం అనుకున్న స్థితికి వెళ్లాలంటే దానికి అదృష్టం కులబలం,ధనబలం, రాజకీబలం, వంటివిఉండాలిఅనుకోవడంమంచిదికాదు. ఎందుకంటేఈప్రస్తుతరోజుల్లోఇలాంటినమ్మకాలుపని కరావు. కేవలంమనకున్నటాలెంట్ ఒక్కటే మనల్ని ఉన్నత స్థానంలోకి తీసుకువెళుతుంది.ఎప్పుడు మన లక్ష్యాన్ని గుర్తుచేసుకుంటూ ముందుకు సాగాలి. దాని

కొరకు ఎన్ని ఇబ్బందులు వచ్చిన ఎదురుకోవాలి.వాటి కోసం కొన్ని త్యాగాలు చెయ్యక అస్సలు తప్పదు.

చాల మంది మనకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానానికిచేరితే ఎలా ఉంటుందో అని కలలు కంటూ ఉంటారు. కానీ ఆ కలలఆలోచనల్లో విహరించడం తగ్గించి,మనం అనుకున్న స్థాయికి ఎలా చేరాలో ఏం చేస్తే సాధిస్తాము వంటి ప్రణాళికచేసుకోవాలి. ఒక మేధావి చెప్పారు గాల్లో మేడలు కట్టడం తప్పు కాదు వెంటనే మేల్కొని ఆ గాలి మేడలు కింద గట్టి పునాది నిర్మించడానికి ప్రయత్నం చేయడం తప్పు అవుతుంది. మన లక్ష్యం చేరుకోవడానికి గట్టి పునాది వేసుకోవాలంటే. దానికి ముందు మన మీద మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి, తర్వాతనే ఈయన చెప్పిన మ్యాజిక్ ఫార్ములా అవుతుంది. ఆ ప్రశ్నలు ఏమిటంటే.

మనమే తయారు చేసే ప్రశ్నలకు స్కోర్లు ఉండవు. కనుక ఇప్పుడు మనం రాసే సమాధానాలే మన భవిష్యత్తుని నిర్ణయిస్తాయి.

నేను ఈ చదువు ఎవరి కోసం చదువుతున్నాను?

నేను రాయబోయే పరీక్షలు చాలా కష్టమైనవా?

కష్టమైనదైతే,ఇంతకుముందు ఎవరైనా పాసయ్యార లేదా?

నేను పాసవ్వటానికి ఉన్న అడ్డంకులేవి?

నా అడ్డంకులను పరిష్కరించుకోవాలంటే ఏం చేయాలి?

పాసవ్వడానికి నేను ప్రణాళిక వేసుకున్నానా? హార్డ్ వర్క్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను?

ఉదయం 4 గంటలకు లేవటానికి సిద్ధంగా ఉన్నాను?

టీవీలు, ఫ్రెండ్స్ ని కొంతకాలం పక్కన పెట్టగలనా?

మా కుటుంబ సభ్యులు గర్వపడే స్థాయికి వెళ్ళగలనా?

నేను ఫెయిలవటానికి ఎవరైనా కుట్రచేస్తున్నారా?

ఈ ప్రశ్నలకు మనం సమాధానం నిజాయితీగా రాసుకోగలిగితే, మన భవిష్యత్తు ఏంటో తెలిసిపోతుంది. ఇంకా సమయం కూడా వృధా చేయనవసరం లేదు.

### అసలు చదువు ఎందుకు?

చదువు కేవలం ఉద్యోగం సంపాదించడానికి కాదు అలాగే, డబ్బు సంపాదించడానికి కూడా కాదు. చదువుకున్న వాళ్ళు పెద్ద మేధావులు కూడా కాదు. చదువుకోవడం వల్ల ఒక వ్యక్తి సమాజ పరిస్థితి అలాగే వార్తాపత్రికల ద్వారా దేశ కాలమాన పరిస్థితులు తెలుసుకోగలుగుతాడు. చదువు అనేది డబ్బు కన్నా గొప్ప పెట్టుబడి వంటిది. చదివినా చదువు చదివినియోగం చేసుకున్న వారు సమాజానికి ఎంతో సహాయపడుతారు. వారికి సమాజంలో కూడా ఎంతో గౌరవం వస్తుంది. ఈనాడు ఇక్కడ మనదేశంలో చదువుకున్న వారుప్రస్తుతం దేశ నలుమూలల్లో ఉద్యోగం చేస్తూ అక్కడి ప్రజల నుండి మర్యాదలు అందుకుంటున్నారు. ఆఫ్రికా లాంటి చిన్న దేశం లో కూడా మన వాళ్ళు టీచర్లుగా,ఇంజనీర్లుగా, డాక్టర్లుగా పనిచేస్తూ ఆ జన స్రవంతిలో కలిసిపోయారు వారికి మన వాళ్లే దేవుళ్ళు.

### మీరు – మీ లక్ష్యం: –

లక్ష్యాలు అనేవి అందరికీ ఉంటాయి. కానీ వాటి కోసం కృషి చేసేవారు కొందరే ఉంటారు. మరికొందరైతే లక్ష్యాన్ని అదృష్టానికి వదిలేస్తారు. అలా కాకుండా ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాన్ని అనుకున్నది సాధించాలంటే చాలా మార్గాలు ఉంటాయి. జార్జి మేరిసే అనే మేనేజ్మెంట్ కన్సల్టెంట్ లక్ష్యం గురించి ఇలా అంటాడు.**"Goal setting is a process where by we can translate our wishes into reality".** అయితే ఈ ప్రాసెస్ అనే పద్ధతి ఎలా ఉంటుందో పరిశీలిద్దాం.

అయితే ఈ డైలాగులు మీరు అన్నట్లుగా గాని లేదా విన్నట్లుగా ఉందా?

★ఏమిటోఈ జీవితంఎలాబతకాలో తెలియడం లేదు.

★ఈ జన్మలో నాకు ఆ ఉద్యోగం వచ్చేలా లేదు.

★ఈ పరీక్ష సమయంలో నాకు పనులెక్కువ అవుతున్నాయి.

★నాకు ఇంట్లో వాళ్ళ సపోర్టు ఉంటే అద్భుతాలు చేసేవాడిని.

★ నా వెనుక రాజకీయ నాయకులు ఎవ్వరు లేరు.

మాలాంటివాళ్ళకుఅలాంటిఉద్యోగాలుగ్యారంటీగారావు.

★మాదగ్గర డబ్బుంటే ఈ పాటికి ఉద్యోగం వచ్చి ఉండేది.

**ఫోకస్ (FOCUS):-**

మనం ఫోటోలు తీసే కెమెరాలో స్పష్టమైన చిత్రం కోసం కెమెరాలో ఉన్న లెన్స్ ని అడ్జస్ట్ చేస్తాము దానిని ఫోకస్ అని అంటారు. అలాగే మన విషయంలో ఫోకస్ చేయమంటే ఒక విషయాన్ని కచ్చితంగా,స్పష్టంగా, అర్థమయ్యేటట్టుగా చూడడం అని అర్థం. మనం ఎప్పుడైనా మన జీవితం గురించి ఫోకస్ చేశామా? బహుశ చేసి ఉండకపోవచ్చు. పట్టాభిరామ్ గారు మన జీవితంలో లక్ష్యం వైపు ఫోకస్ చేయాలని ఒక చిన్న ఎక్సర్సైజ్ గా చెప్పారు.

ఒక రోజున మనం ఒక పెద్ద స్వామీజీ వద్దకు వెళ్లామనుకోండి. ఆయనకు మన గురించి భూతా భవిష్యత్తు వర్తమానా కాలాలు అన్ని తెలుసుకుందాం. ఆ స్వామీజీ మనతో మాట్లాడి మన ముఖాన్ని బాగా స్టడీ చచేసి "ఒక శుభవార్త లేదా ఒక ఆ శుభవార్త" చెప్పారు అనుకోండి. మనం కచ్చితంగా ఆ శుభవార్త అశుభవార్త ఏంటో తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తాము.

అప్పుడుఆ స్వామీజీ మనం ఏ కోరిక అయితే కోరుకుంటున్నామో అది తప్పక నెరవేరబోతుంది. అలాగే మనం చిరకాల వాంఛ నెరవేర పోతుంది. మన ఆరోగ్యం ఐశ్వర్యంతో పాటు అందరితో ఆనందంగా జీవిస్తాము. కానీ ఒక సంవత్సరం మాత్రమే ఆ అదృష్టం ఉంటుంది. అని చెప్పగా అశుభం ఏమిటంటే రెండవ సంవత్సరంలోనే మన ఆరోగ్యం పాడవుతుంది ఏదో అలాగా పడుతూ లేస్తూ ఒక సంవత్సరం మాత్రమే బతుకుతాము అన్నారనుకోండి ,మనం ఏం చేస్తాం? వెంటనే ఒక పేపరు పెన్ను తీసుకొని ముందు సంవత్సరంలో మనకి ఏ ఏ పనులు అయితే చేయాలి అనుకుంటున్నామో, వాటిని రాసుకోవాలి .అది ఏ విషయం అయినా గానీ తల్లిదండ్రులకు సంబంధించినది, ఫ్రెండ్స్ కి సంబంధించినది,ఆర్థిక, సామాజిక, శరీరమైనది ఏదైనా కావచ్చు. చాలా బాగా ఆలోచించి రాయాలి.

మనం మనం ఏ విషయాలైతే పేపర్ పెన్ను పట్టుకొనిరాశామో అవే "మనవి నిజమైన గోల్స్" అని ఒక అబ్రహం మాస్లో అనే మరో వైజ్ఞాన విశ్లేషకుడు తెలిపారు. మనం పై విధంగా రాసిన విషయాలలో ఎంతో డీప్ గా ఆలోచిస్తాం,అలాగే ఏమి స్పష్టమైనవి అని ఎంతో ఫోకస్ పెట్టి ఆలోచిస్తాము. ఈ విధంగా రాసినందువలన మనకు మన గురించి బాగా తెలుస్తుంది అలాగే మనం నిజంగా ఏమి ఇష్టపడుతున్నాము ఏమిటి ని దూరంగా ఉంచాలనుకుంటున్నామో కూడా బాగా తెలుస్తుంది .మన కుటుంబం పట్ల, అలాగే మన దేశం పట్ల మన అభిప్రాయం కూడా తెలుస్తుంది.

మనం మన భవిష్యత్తుని ఏ విధంగా ఉంచాలనుకుంటున్నామో మనమే నిర్ణయించుకోవచ్చు. అదేమిటి అనేది ప్రస్తుతానికి తెలియకపోవచ్చు. కానీ మన కుటుంబ సభ్యులకు, అలాగే మన మిత్రులకు ఇది తెలుసు. మనం ఎవరినైనా సంప్రదించడానికి ఇష్టం లేకపోతే, మనమే ఆ సమాచారాన్ని సమాజంలో జరుగుతున్న మార్పులు, ప్రజల మనోభావాలు తెలియజేయడానికి న్యూస్ పేపర్లు, మీడియాలు చాలా ఉన్నాయి. ఎప్పుడు ఏది ఎలా చేయాలో నిర్ణయించుకోవడం అనేది మన చేతుల్లో ఉంది.

మన జీవితంలో మనకున్న లక్ష్యం చిన్నదా, పెద్దదా లేదా సాధారణమైనదా అని ఆలోచించుకోవాలి. అంటే మనం High achiever లేదా Low achiever గాMedium achiever గా ఉండాలంటే మనం భవిష్యత్తులో ఏ పరిస్థితుల్లో ఉండాలి ఏ లక్ష్యం సాధిస్తే ఎలా ఉంటాము అని మనం తెలుసుకోవాలి. మన జీవితంలో ఉన్న లక్ష్యాన్ని సాధించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయాలి అలాగే సమాజాన్ని ఎలాగ ఎదుర్కోవాలి ఏం చేస్తే మనం లక్ష్యం సాధిస్తాము ఏ ఉద్యోగం చేస్తే మంచి స్థితికి ఏర్పడతాము అలాగే మనకి సమాజంలో మంచి గుర్తింపుని ఎలాగా తెచ్చుకోవాలి ఇలాగ మన జీవితం మన కుటుంబ జీవితం సమాజం కోసం ఆలోచించి మన లక్ష్యాన్ని నెరవేర్చే ప్రయత్నం జీవితంలో ఉన్నత స్థితికి ఎదగడానికి గట్టిగా ప్రయత్నించాలి.

నేను పనినైనా సాధించగలను అనే గొప్ప పట్టుదల మనకి ఎప్పుడూ మనసులో వైబ్రేట్ అవుతూ ఉండాలి.

★★★★★★

### మనసుంటే మార్గాలెన్నో :-

మనసుంటే గారు చదువుకి కొన్ని చిట్కాలు చెప్పారు. కొంతమంది ఎలాగైనా చదివేయాలి. రాత్రికి రాత్రికి కోట్లు సంపాదించాలి అని ఈ కాలం పిల్లలు అందరూ అనుకుంటారు.వ్యాపారంలో రూపాయి పెట్టి పది రూపాయలు ఆశించడం తప్పు కాదు కానీ దానికి ప్రయత్నం చేయకపోవడమే తప్పు. ఆ ప్రయత్నంలో చదువు అనేది ముఖ్య కారణం.

పిల్లలందరూ సమయం ఉన్నంతవరకు సినిమాలు, షికారులు అలా తిరుగుతూ తరువాత పరీక్షలు దగ్గరకు వచ్చేసరికి టెన్షన్ పెట్టుకుంటూ ఉంటారు, అలాగే ఆ పిల్లలతో పాటు వాళ్ళ తండ్రి తండ్రులు కూడా ఎంతో టెన్షన్ పడుతూ ఉంటారు.ఆ టెన్షన్ అనేది పడకుండా ఎవరైనా సరే ఒక పద్ధతి ప్రకారం చదవాలి.అని పట్టాభిరామ్ గారు Study Pyramid అని ఒక చిట్కా ని తయారు చేశారు.




**DR. PATTABHI RAM STUDY PYRAMID**

పట్టాభిరామ్ గారు పై ఉన్న ఎనిమిది మెట్లు ఏ పరీక్షలోనైనా విజయం సాధించడానికి సహాయపడతాయని తెలియజేశారు అలాగే వారు కోచింగ్ ఇచ్చిన వారు కూడా రుజువు చేశారంట. పైవన్న పిరమిడ్ లో ఆయన చెప్పినది ఏమిటంటే కిందనుంచి పైదాకా మొత్తం కచ్చితంగా అన్ని పాటిస్తేనే మనకి విజయం కలుగుతుంది.

**STUDY TIME**ఈ స్టడీ టైమ్ అనేది చదువుకునేటప్పుడు చాలా ముఖ్యం. ఎందుకంటే చాలామంది రాత్రి పడుకునే ముందు చదువుకుంటారు, కానీ అది తప్పు. అలా రాత్రి చదివింది బుర్రకి ఎక్కదు. ఎందుకంటే ఉదయం నుండి రాత్రి వరకు జరిగిన విషయాలు అలాగే ,ఇతర విషయాలు బుర్ర నిండా ఉంటాయి. రాత్రి ఎంత చదివినా సరే అది చదవటమే అవుతుంది గాని చదివినది జీర్ణం చేసుకునే శక్తి మనసుకి ఉండదు. దానికి బదులు రాత్రి త్వరగా పడుకొని ఉదయం 4 గంటలకు లేచి 6 గంటల దాకా చదివితే మైండ్ ఫ్రెష్ గా ఉంటుంది కాబట్టి చదివినది మొత్తం బుర్రలో రిజిస్టర్ అవుతుంది. పూర్వం ఋషులు వేదాలను ఈ

సమయంలోనే పఠించేవారు అందుకే దాన్ని బ్రహ్మ ముహూర్తం అంటారు. ఈ సమయంలో చదివిన రెండు గంటలు ఎప్పటికీ బుర్రలోనే గుర్తుంటాయి.

**STUDY ATMOSPHERE**అంటే చదువుతున్న ప్రదేశం మనకి అనుకూలంగా ప్రశాంతంగా ఉండాలి. మనం చదివేటప్పుడు మనం మైండ్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉండాలి. అంతేకానీ కబుర్లు చెబుతూ, సినిమాలు చూస్తూ, గేమ్స్ ఆడుతూ వంటివి చేయకూడదు. అప్పుడు మన మైండ్ అనేది డైవర్ట్ అవుతుంది, చదువు మీద కాన్సన్ట్రేషన్ తగ్గిపోతుంది.

**STUDY PLANNING**ఈ పద్ధతి చాలా ముఖ్యమైనది చదువుకునే సబ్జెక్టు అది క్లిష్టమైనదా లేదా ఈజీ అయినదా అని చూసుకోవాలి. క్లిష్టమైన సబ్జెక్ట్ అయితే ముందు దానికి కొంచెం సమయం కేటాయించాలి. ఏది ఎప్పుడు ఎలా చదవాలి అనేది తెలుసుకోవాలి. మనం ఎంచుకునే సబ్జెక్టుకు సంబంధించిన పుస్తకాలు తప్ప మరే పుస్తకం ఉండకూడదు. మళ్లీ వాటిని చూసినప్పుడల్లా మన బుర్రలో ఉన్న ఆలోచనలు మారిపోతాయి.

**STRATEGIES**ఇది చదవడానికి పనికొచ్చే కొన్ని చిట్కాలు. చదివేటప్పుడు మనకి ఏదైనా పదం గుర్తు ఉండకపోతే దానిని ఒక బండ గుర్తుగా పెట్టుకొని,మన బుర్రలో ఉంచుకోవాలి. వీటిని ACRONYMS అంటారు.

**STUDY NOTES**చాలామంది ఎప్పుడు చూసినా చదువుతూనే ఉంటారు కేవలం పరీక్ష సమయంలోనే రాస్తారు.అది మంచి అలవాటు కాదు. చదివినది ఎప్పటికప్పుడు రఫ్ నోట్ లో రాస్తూ ఉండాలి. రెండుసార్లు క్లాసులో విన్నది ఒక్కసారి చూడకుండా రాసిన దాంతో సమానం. ఎంత చదివినా ఒక్కసారి దాన్ని చూడకుండా పెంతో రఫ్ నోట్స్ లో రాసుకుంటే అది గుర్తు ఉంటుంది. చదివినది అంతా ఒక ఎత్తు అయితే చూడకుండా రాయడం ఇంకో ఎత్తు.

**SELF TEST**అంటే మనకు మనమే ఒక పరీక్ష పెట్టుకోవాలి ఒక మోడల్ ప్రశ్న పత్రం తయారు చేసుకోవాలి. అంటే ఒక ప్రశ్న పత్రంలో ఐదు ప్రశ్నలు కనుక ఉంటే వాటిని మనం ఎంతసేపు, ఎలా రాయగలము అనే సమయం దానికి కేటాయించుకోవాలి.

**STRESS REDUCTION** అంటే ఒత్తిడి తగ్గించడం. నిజానికి మనం చదివేటప్పుడు పైనున్నవన్నీ పాటిస్తే మనిషికి ఒత్తిడి ఉండదు. ఒకవేళ ఒత్తిడి ఉన్నా సరే సెల్ఫ్ యోగ లేదంటే ధ్యానం లాంటివి చేయడం మంచిది. అలాంటి నేర్పేందుకు ఎన్నో వీడియోలు మనకు లభిస్తున్నాయి.

పట్టాభిరామ్ గారు తాను తయారు చేసిన పిరమిడ్ గురించి చాలా చక్కగా వివరించారు. అలాగే మనం చదివేటప్పుడు ఎప్పుడు చదవాలి?ఎన్ని గంటలకు చదవాలి? ఎలా చదవాలి? అనే కొన్ని టెక్నిక్స్ కూడా ఈ పుస్తకంలో తెలియజేశారు. అవి ఏమిటంటే.

మనం చదువుకునేటప్పుడు ఏ సమయంలో చదవాలి అనేది చాలా ముఖ్యం. అంటే వైజ్ఞానిక పరిశోధనలను చెప్పిందేమిటంటే ఒక వ్యక్తి పొద్దున లేచిన సమయం నుండి 16 గంటల వరకు తాన విన్న సంగతులు అలాగే చదివిన విషయాలు గుర్తు పెట్టుకుంటాడట. కాబోయే చదివినా లేదా చూసినవి గుర్తు ఉండకపోగా ఉన్న వాటితో పాటు అవి కూడా కలగా పులగంచేస్తాయి. అందుకే మనిషి ఎప్పుడూ రాత్రి ఎక్కువగా చదవకూడదు. అంటే ఉదయం 6 గంటలకు నిద్ర లేచిన తర్వాత అలాగే రాత్రి 10 గంటలకు వరకు మాత్రమే చదవాలి అలాగే చదివితే ఫలితం బాగా వస్తుంది.

అలా ఎందుకు చెప్పారంటే మనిషి ఉదయం నుంచి చూసినవి చదివినవి బుర్రలో నిండి ఉంటాయి. అందుకనే రాత్రి చదవడం కన్నా తెల్లవారుజామున 4 గంటలకు లేచి చదివితే బుర్ర ఫ్రెష్ గా ఉంటుంది అలా చదవడం కూడా బెస్ట్ అని చాలామంది తెలిపారు. అలాగే మనం చదువుకునేటప్పుడు నాన్ స్టాప్ గా చదవడం కన్నా గంటకోసారి లేదా 5 నిమిషాలకు ఒకసారి కొంచెం బ్రేక్ తీసుకొని చదివితే ఇంకా మంచిది.

మనిషిఎప్పుడూ ఉదయం 5నుంచి 7 , సాయంత్రం 8 నుంచి 10 వరకు చదవడానికి తగిన సమయం. అలా చేస్తే ఫస్ట్ క్లాస్ తప్పదు. కొందరు తెల్లవారుజామున లేచినప్పుడు పడుకొని చదువుతారు, అలా చదవడం మంచిది కాదు. ఎప్పుడూ కూర్చుని నిటారుగా చదువుకోవాలి, కాలు ఎప్పుడూ నేల మీదకు అని ఉండాలి. పుస్తకాన్ని 45 డిగ్రీల యాంగిల్లో 90 డిగ్రీల యాంగిల్లో కళ్ళకు అక్షరాలు కనిపించేలా పుస్తకాన్ని పట్టుకోవాలి.కూర్చునేటప్పుడు వంగకుండా, గదిలో వెలుతురు లేకుండా ఉండకూడదు. పుస్తకాన్ని మొదటిసారి చదివినట్లయితే దాన్ని అర్థం చేసుకుంటూ నెమ్మదిగా ప్రతి వరుస చదవాలి. రెండోసారి చదివినప్పుడు స్పీడును పెంచుకొని చదవడం చేయాలి. ఇలా కనుక చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

ఎవరికైనా పరీక్షల ముందు టెన్షన్ అనేది సహజం. ఎలా చదివినా బుర్రలోకి ఎక్కాలి అని అనుకుంటాం. కానీ కళ్ళతో చూస్తూ నోటితో పలుకుతూ చెవులతో వింటూ వేలితో అక్షరాలను రాస్తూ చదివితే అది ఎప్పటికీ మనసులోఉండిపోతుంది.

పరీక్షలు సమయంలో కంబైన్ స్టేట్స్ అనేవి అవసరం. కానీ అవి స్కూల్ స్టూడెంట్స్ కి కంబైన్ స్టడీస్ అయితే లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉంటుంది .ఎందుకంటే వారు ఆ సమయాన్ని చదువుకో మానేసి కబుర్లు కేటాయిస్తారు.అయితే కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి రాసే వాళ్ళకి మాత్రం కంబైన్ స్టడీస్ అవసరం.ఎందుకంటే వాళ్లు కాలేజీకి వెళ్లలేకున్న కంబైన్ స్టడీస్ లో ఒకరి డౌట్స్ ఒకరు తీర్చుకోవచ్చు.పట్టాభిరామ్ గారు చదవటానికి మరొక టెక్నిక్ కనిపెట్టారు అది ఏమిటంటే.

**ప్రివ్యూ - ది వవ్య - రివ్యూ**

ఒక విషయం మనం తరగతి గదిలో నేర్చుకున్న, తర్వాతనే పరీక్షలు రాస్తాము అలాగే పాస్ అయ్యి, పై తరగతికి కూడా వెళ్తాము. కానీ కొన్ని సందర్భాల్లో పాసైన తరగతిలో నేర్చుకున్నవి విషయాలు మర్చిపోయే అవకాశం ఉంది.అలాగా అలా విషయాలను గుర్తించుకోవడానికి ఈయన మూడు దశలు చెప్పారు. అవి

1) ప్రివ్యూ (PREVIEW)
2) ది వ్యూ (THE VIEW)
3) రివ్యూ (REVIEW)

**ప్రివ్యూ (PREVIEW)**

మనం ఎప్పుడూ చెప్పబోయే పాఠాన్ని ముందుగానే చదవాలి. ఈ పాఠం తెలియదు కదా అర్థం అవుతుందో లేదో అనే సందేహం ఉండకూడదు.సినిమాల్లో ఎలా అయితే ట్రైలర్ పార్ట్ టీవీలో రాబోయే ప్రోగ్రామ్స్ ప్రకటనలు చూసి మనం ఆకర్షణ అవుతాము అలాగే చెప్పబోయే పాఠాన్ని కూడా ముందు చదవడం వలన విషయం మనకు పరిచయం కలగటం వలన సారాంశం తెలియడం వలన ఏకాగ్రత కుదిరినందుకు దోహదపడుతుంది.

**ది వ్యూ (THE VIEW)**

ది వ్యూ అనేది ఏమిటంటే ముందు చదివిన పాటలను రివ్యూ చేయడం వలన మనం మనస్సుకు కొత్త పాఠాన్ని తెలియక అర్థం చేసుకుంటాం. ఇంతకుముందు ప్రివ్యూ లో కొన్ని అర్థం కాని

అంశాలను ఇప్పుడు తీరిపోయే అవకాశం ఉంటుంది. ఇంకా ఆ అంశాలు తెలియకపోతే తోటి విద్యార్థులతో కానీ టీచర్ని అడిగి కానీ ఆ సందేహం ఏమిటో తెలుసుకోవచ్చు.

**రివ్యు** (REVIEW)

ఇప్పటివరకు విషయాన్ని ఒకసారి రివ్యూ చేసాము అలాగే వివరంగా కూడా తెలుసుకున్నాము ఇప్పుడు రివ్యూ అనేది అర్థము తీరటమే కాక పూర్తి సారాంశం కూడా మనకి అవగాహన వస్తుంది.

ఇలాంటి మూడు పనులు గనుక చదివేటప్పుడు పాటిస్తే విషయం ఎప్పుడు గుర్తుంచుకోవడం చాలా తేలికఅవుతుంది.

★★★★★★

**వికటిస్తున్నా ఐదు "సి"లు:–**

2003 లో పట్టాభిరామ్ గారు తిరుమల తిరుపతి దేవస్థానం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వికాస్ విద్య సంస్థ తల్లిదండ్రుల ప్రోగ్రాం కు వెళ్లారు. అక్కడ కొంతమంది తల్లిదండ్రులు కొన్ని విషయాలు చెప్పి ఈయనకు ప్రశ్నోత్తరాలు రాశారు వాళ్లు అడుగుతున్నారు. ఇంతలో ఒక స్టూడెంట్ లేచి తను ఇంటర్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు అంట, కానీ తన పేరెంట్స్ ఎప్పుడు చదువు చదువు అని అంటారంట వాళ్ళు అలాగా అనడం వలన తనకి పరీక్షలు అంటే భయం కూడా ఏర్పడిందంట. అందుకే ఆ భయం తగ్గడానికి క్రికెట్ చూస్తున్నాను అని పట్టాభిరామ్ గారితో ఆ స్టూడెంట్ చెప్పాడు. మరలా తనకి ఆ క్రికెట్ చూడటం వలన భయం కొంచెం తగ్గి రిలీఫ్ వస్తుందంట అలా చేయడం తప్పంటారా? అని అడిగాడు.

అప్పుడు ఈనా ఆ స్టూడెంట్ తో నువ్వు ఆటగాడు అయితేనే చూడొచ్చు కానీ కాలక్షేపానికి చూడడం దేనికి అది వేస్ట్ అని అన్నారు. క్రికెట్ చూడటం వలన నీకు వచ్చే లాభం ఏముంది దాని బదులు క్రికెట్ పై ఉన్న ధ్యాస అంతా పరీక్షల వైపు మళ్ళి ఇస్తే మంచి ఫలితం వస్తుంది. అలాగే నీకున్న క్వార్టర్లీ పరీక్షలను క్రికెట్లో ఉన్న క్వార్టర్ ఫైనల్స్ గా హాఫ్,ఇయర్లీ పరీక్షలను సెమీఫైనల్స్ గా,అలాగే పబ్లిక్ పరీక్షను ఫైనల్స్ గా ఊహించుకోవాలి.

ఈ రోజుల్లో 90 శాతం పిల్లలందరూ ఈ ఐదు సీలలో చిక్కుకున్నారు. ఆ ఐదు"సీ" లు ఏమిటంటే **సినిమా,క్రికెట్, కేబుల్ టీవీ, సెల్ ఫోన్** అలాగే **చాటింగ్.** పేరెంట్స్ పిల్లలకు వాటినుండి తప్పించలేకపోతున్నారు.పట్టాభిరామ్ గారు ఫైనల్ ఎగ్జామ్స్ ని ఇలా అనుకోమని చెప్పారు.

**క్రికెట్ పిచ్–పరీక్ష హాలు**

పిచ్ (PITCH) =పరీక్ష హాలు

బ్యాట్స్మన్ (BATSMAN) =మనం

బౌలర్ (BOWLER) =పరీక్ష పేపర్

ఫీల్డర్స్ (FIELDERS) = వాచర్లు,ఇన్విజిలేటర్లు

అంపైర్ (UMPIRE) = స్క్వాడ్

రన్ అవుట్(RUN OUT) =కాపకొడుతూ పట్టపడటం

డక్ అవుట్ (DUCK OUT) = కళ్ళనిళ్ళతో ఫస్ట్ బెల్ అవగానే వచ్చేయడం

ఒక్క పరుగు (ONE RUN = థర్డ్క్లాసులోపాస్

రెండు పరుగులు (TWO RUNS) =సెకండ్ క్లాస్ పాస్

మూడుపరుగులు(THREERUNS)=హైసెకండ్ క్లాస్

బౌండరీ(BOUNDARY) =ఫస్ట్క్లాస్

సిక్సర్ (SIXER) = డిస్టింక్షన్

వైడ్ (WIDE) = సిలబస్లో లేని ప్రశ్నలు

అప్పిల్ (APPEAL) = రీ కౌంటింగ్కి విజ్ఞప్తి

సెంచరీ (CENTURY = స్టేట్ ర్యాంకు

ఈవిధంగా ఆస్టూడెంట్ నిఆలోచించమన్నారు. ఒక రోజు తన టీమ్ ని చదువులాగ అనుకొంటే తనే కెప్టెన్ అవుతాడు. అలాగే తన జట్టుని అంటే కుటుంబంలో అందరికీ ప్రేరణ

కలిగించాలి.తన ప్రతిభను చూసి తన తల్లదండ్రులు ఎంతో మురిసిపోతారు అని చెప్పాడు.

పట్టాభిరామ్ గారు తెలుసుకున్న మరో విషయం ఏమిటంటే పిల్లలకు పరీక్షలు వచ్చే రోజుల్లోనే అంటే ఏప్రిల్ క్రికెట్ ప్రపంచ కప్ కూడా కరెక్టుగా వస్తుంది. అప్పుడు ఒక తల్లి లేచి ఇతనిని అదే ప్రశ్న అడిగింది.అలాగే “పిల్లల కర్మఏమిటో గాని సరిగ్గా వాళ్లు పరీక్ష రాసే సమయంలోనే క్రికెట్ మ్యాచ్లు కూడా వస్తున్నాయి. అవి చూడకుండా ఉండాలంటే ఏం చేయాలి ?” అని అడిగింది.

అప్పుడు ఇతను “ముందుగా మీ ఇంట్లో ఉన్న టీవీని తీసేయండి టీవీ ని చూడడం వలన ఎన్నో నష్టాలు వస్తున్నాయి. క్రికెట్ మ్యాచ్ లో పాకిస్తాన్ ఓడిన, గెలిచిన వాళ్లకు వచ్చే లాభం, నష్టం ఏముంది .గేమ్ లో ఎలాగైనా గ్యారెంటీగా ఒకరు ఓడటం సహజం. అది వాళ్ళ గొడవ. కానీ మీ అబ్బాయి మాత్రం చదువులో ఓడిపోకుండా ఉండేలా, మంచి స్ఫూర్తి కలిగించే మాటలు మీరు తనతో మాట్లాడండి” అని పట్టాభిరామ్ గారు ఆ తల్లితో చెప్పారు.

ఇంతలో మరో తండ్రి లేచి పరీక్షలు విజయం సాధించాలంటే ఎలా చదివితే బాగుంటుంది? ఏ సమయంలో చదవాలి ?ఎంతసేపు చదవాలి? అని పట్టాభిరామ గారిని అడిగారు. అప్పుడు ఆయన విజయం సాధించడానికి చాలా పద్ధతులు ఉన్నాయి. అయితే అవన్నీ ఈ కాలం పిల్లలకి తెలియనివి కావు అవన్నీ పిల్లలకు తెలుసు. ఎటు వచ్చి చూస్తే వాళ్లకున్న ప్రయారిటీస్ కొన్ని వేరుగా ఉంటాయి. వాటిలో చదువుకన్నా ముఖ్యంగా ఎక్కువగా క్రికెట్,సినిమాలు,చాటింగ్,సెల్ఫోన్, కేబుల్ టీవీ వంటివి ఈ 5 “సీ”లు వాళ్లు వదిలేయాలి.

ఇవన్నీ స్టూడెంట్స్ వదిలేసిన తర్వాత తమ పనులను మూడు భాగాలుగా విభజించాలి అని పట్టాభిరామ్ గారు తెలియజేశారు. అవి –

1.అత్యవసరం (VERY IMPORTANT)
2.అవసరం (IMPORTANT)
3.అంతగా అవసరంలేనివి (NOT IMPORTANT)

ముందుగా అత్యవసరం అంటే చదువుకు సంబంధించినవి హోంవర్క్ ప్రిపరేషన్ అలాగే ప్రణాళికలు తెలియనివి తెలుసుకోవడం. అవసరం అంటే భవిష్యత్తుకు సంబంధించిన విషయాల సేకరణ చేయడం అంటే న్యూస్ పేపర్ చదవడం, వ్యసనాలకు కొంచెం దూరంగా ఉండడం, ఆరోగ్యం కాపాడుకోవడం వంటివి చేయాలి.చివరగా అనవసరమంటే అందరికీ తెలిసినవే పై ఉన్న ఐదు “సి”,అలాగే ప్రేమలను వదిలేయడం. ఇలాగా ఆ ప్రోగ్రాంలో తల్లిదండ్రులు వాళ్ళ తోచిన ప్రశ్నలు అడుగుతూ అలాగే పట్టాభిరామ్ గారు వాటికి సమాధానం చెబుతూ ఉన్నారు.

**పాజిటివ్ థింకర్స్ క్లబ్**

సైకాలజీ టుడే పత్రిక సారథ్యంలో పాజిటివ్ థింకర్స్ క్లబ్ సమావేశం కరీంనగర్లో జరిగింది. ఆ పత్రిక లాంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి నేటి యువతరం వారికి పాజిటివ్గా ఎలా ఆలోచించాలని ప్రక్రియలను చేపట్టింది. ఆ సారాధ్యం భాగంలోనే ఊరుకో పాజిటివ్ థింకర్స్ క్లబ్ అనేది ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ఒక విద్యార్థి లేచి“నేను ఇంటర్ దాకా బ్రిలియం చూడండి. డిగ్రీలో చేరాక చదువు మీద శ్రద్ధ తగ్గింది. ఎక్కువసేపు టీవీ చూస్తున్నాను. అలాగే మ్యూజిక్ కూడా వింటున్నాను. వీటి రెండిటి వలన మార్కులు కూడా తక్కువ వస్తున్నాయి. ఆ రెండిటిని తప్పించుకోవాలంటే నేను ఏం చేయాలి? అని ప్రశ్నించాడు.

అప్పుడు ఈఈయన”నువ్వు ఏం చేయాలో నాకన్నా బాగా మీకే తెలుస్తుంది ఎందుకంటే మీ లక్ష్యం గట్టిగ అయితే ఆ రెండు పనులు చేయరు చదవకపోయినా ఏదో రకంగా జీవితం లో

గడిపేయవచ్చు అని ఫీలింగ్ కనుక నీలో ఉంటే ఇలాగే ఉండండి. లేదు నువ్వు జీవితంలో విజయం సాధించాలని పట్టుదల గనుక నీకు ఉంటే ఆ రెండిటిని దూరంగా ఉంచాలి ఎంత దూరం అంటే అవి మళ్లీ వెనక్కి వచ్చే ప్రాణం ఉన్న వస్తువులు కాదని సత్యాన్ని కూడా గుర్తించాలి” అని చెప్పారు.

ఇక సినిమాలు గురించి ఏమైనా చెప్పాలంటే ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది ఎందుకంటే చిన్న పిల్లలు ఆ సినిమాలో వచ్చి చెడు పాటలకు, చిత్ర సన్నివేశాలకు అలవడుతున్నారు.ఇలా చెప్తుంటే ఆయనకు ఒక సంఘటన గుర్తుకొచ్చింది అది ఏమిటంటే, **ఒకరోజు అతను చుట్టాలింటికి వెళితే వాళ్ళ నాలుగేళ్ల చిన్న3బ్బాయి“శ్రీరామచంద్ర సిగ్గే గోవిందా, కృష్ణ ముకుందా చీరే జారిందా” అనే పాట పాడుతుంటే ఆయనకు ఎంతో సిగ్గు వేసింది. అలాంటి రచయితకి దేవుళ్ళ పేరుని అలా అసభ్యంగా వాడుకునే హక్కు ఎవరిచ్చారనిఆ అబ్బాయి తండ్రి ఇతను అడిగారు.**నువ్వు ఇంట్లో టీవీ ఎందుకు పెట్టించావ్ అనిఇతను తిరిగి మాట అన్నారు. దయచేసి ఇలాంటి పదాలు పిల్లల దగ్గర వాడొద్దు.

★★★★★

### 4) ఇష్టమైతే అన్ని జ్ఞాపకమే:-

**పట్టాభిరామ్ గారు జ్ఞాపకశక్తి పెంపుడు జంతువులాంటిది అని తెలిపారు.**

ఎవరి ఇంట్లో అయినాపెంపుడు కుక్క ఉంటే రోజు దాంతో కొంతసేపు కాలక్షేపం చేస్తారు. అలాగే దానిని వాకింగ్కు తీసుకెళ్లడం, దానితో కొంతసేపు ఆడుకుంటారు కూడా. అలాగా రోజు గనక చేస్తే అది మాట వింటుంది .అలాగే యజమానికి రక్షణ కూడా కలిగిస్తుంది. ఇంట్లో వాళ్ళు ఉదయం లేచినా లేవకపోయినా దాని పనులు అది టైంకి చేసుకుంటుంది. అలాగే ఆ పెంపుడు కుక్కకు తగిన సమయంలో దానికి అన్నం పెట్టడం, పట్టించుకోవడం వంటివి చేయాలి. లేదంటే ఆ కుక్కకు రెండు దుష్ఫలితాలు సంభవిస్తాయి. ఆ జీవి కృంగికృషించి మరణించవచ్చు అలాగే రెండవది యజమానిపై తిరగబడి కరిచి భయప్రాంతాలు చేయవచ్చు.

పైనున్న రెండు విషయాల గురించి పట్టాభిరామ్ గారు అందరికీ తెలిసినవి అని చెప్పారు అంటే “జ్ఞాపకం” అనే “శక్తి” లాంటిది.ఆశక్తిని రోజురోజుకు వాడుతూ ఉండాలి. దానికి రోజు ఏదో ఒక పని చెప్పాలి. తగిన వ్యాయామం కూడా ఉండాలి. లేదంటే ఆ శక్తి బలహీనమై మనకి అవసరమైనప్పుడు అది పనిచేయదు. అందుచేతే ఆ శక్తిని తరచుగా ఉపయోగించకపోతే నిరుపయోగం అయిపోతుంది.“THE MORE IT IS USED, THE BETTER IT GETS; MORE IT IS NEGLECTED, THE WORSE IT GETS” అని ప్రముఖ జ్ఞాపకశక్తి ప్రేరకుడు హర్రీలారెన్ చెప్పారు. మనకున్న శక్తిని ఎంత ఉపయోగించుకుంటే అంత లాభం వస్తుంది. లేదంటే ఎంత అశ్రద్ధ దానిపై చూపిస్తే అంత హాని జరిగే ప్రమాదం ఉంది.

మనం ఏదైనా ఒక విషయం గురించి ఆలోచించినప్పుడు దానికి సంబంధించిన పాత విషయాలు మనకి మనసులో వరుసగా గుర్తుతెచ్చేది జ్ఞాపకశక్తి. ఉదాహరణకు మనం ఏదైనా పొలిటిషన్ గురించి చెప్పాలనుకుంటే వాళ్ళు పేర్లు ఏమిటి వాళ్ళు గతంలో ఏం చేశారు అనే విషయాలు బుర్రలో మెదలాలి . అలాగే మనం దేశ నాయకుల గురించి చెప్పాలనుకుంటే రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, మహాత్మా గాంధీ, మొదలైన వ్యక్తుల పేర్లు వాళ్ళు చేసిన పనులు గురించి మనం కు రావాలంటే మనం ప్రతిరోజు జ్ఞాపక శక్తికి సంబంధించిన ఏదో ఒక ఎక్సర్సైజ్ చేస్తుండాలి. ఎప్పుడైతే మనకున్న జ్ఞాపకశక్తిని ఇంకా పెంచుకుంటూ ఉంటాము అప్పుడు ఎలాంటి విషయమైనా మనం నేర్చుకుని

ఉంటే అది ఎప్పటికీ మన బుర్రలోనే ఉంటుంది. ఇదే పద్ధతిలోని విద్యార్థులందరూ చదివిన పాఠాలు అన్ని చక్కగా గుర్తు పెట్టుకోవచ్చు.

**మెదడుకి రెస్ట్ ఇస్తే రెస్ట్ తప్పదు.**

అంటే ఆసక్తి ఉంటే జ్ఞాపక శక్తిని మనం ఒక మంచి హాబీగా చేసుకోవచ్చు. మనకు ఉన్న బుర్రకి కొంచెం పదును పెట్టాలంటే ఈ మెథడ్ తప్పదు. మన మెదడుకి రెస్ట్ గనుక ఎక్కువ ఇస్తే రెస్ట్ తప్పదని పెద్దలు అంటూ ఉంటారు. మనం ఖాళీగా ఉన్న సమయాల్లో జ్ఞాపకశక్తి సంబంధించిన వ్యాయామాలు చేసుకోవచ్చు. అంటే మనం ఒకరి ఇంటికి వెళ్ళినప్పుడు లేదంటే ఏదైనా ఆఫీసుకు వెళ్ళినప్పుడు అక్కడ ఎక్కడెక్కడ ఏ వస్తువులు ఉన్నాయి అంటే ఫోటోలు గాని, క్యాలెండర్స్ గాని వగైరా ఏదైనా వస్తువులు ఉంటే దానిని మనం కొంత సేపు కళ్ళు మూసుకొని తిరిగి వాటిని మనసులో చిత్రించుకోవాలి. నిత్యం ఇలా చేస్తూ ఉంటే మన మెదడుకు జ్ఞాపకశక్తికి ఒక ఎక్సర్సైజ్ చేయడం అవుతుంది. అంటే ఇందాక పైన చెప్పిన పెంపుడు కుక్కలాగా మీరు పిలవగానే ఆ విషయాలన్నీ బుర్రలోకి పరిగెత్తుకు వస్తాయి.

చాలామందికిఈ సందేహం వచ్చే ఉంటుంది అది ఏమిటంటే కొందరికి జ్ఞాపకశక్తి ఎందుకు ఉండదు? అలాగే కొందరికి జ్ఞాపకశక్తి ఎక్కువ ఎందుకు ఉంటుంది. అంటే శాస్త్రజ్ఞుల పరిశోధన చేస్తే తేలింది ఏమిటంటే కొంతమందికి జ్ఞాపకశక్తి దాదాపు ఉండదు.అంటే వారు 75 సంవత్సరాలు పైబడినవారుగాని అలాగే ఆల్జీమర్ డిసీజ్ కు గురైన వారు కానీ,లేదంటే మెదడుకు దెబ్బ తగిలిన వారు గాని, మెదడులో రక్తం గడ్డ కట్టిన వారు, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు తీసుకున్నవారుగాని దీనిలోకి వస్తారు. అంతేకాక మిగతా వారిలో జ్ఞాపకశక్తి బానే ఉంటుంది. అయితే వాళ్ళు దాని ఉపయోగించి దాన్ని బట్టి ఉంటుంది.ఆసక్తి లేనివారు కొన్ని విషయాలు మనసుకి ఎక్కవు అలాగని అది మతిపరుపు కాదు, అది వాళ్ళ అనాశక్తి మాత్రమే.స్టూడెంట్స్ లో అధిక శాతం ఇదే సమస్య ఉంది. సహజంగా జ్ఞాపకశక్తిలో మూడు పద్ధతులు ఉన్నాయి.

1.సహజమైన జ్ఞాపకశక్తి (NATURAL MEMORY)
2.స్వల్పకాలికజ్ఞాకశక్తి (SHORT TERM MEMORY)
3.దీర్ఘకాలిక జ్ఞాకశక్తి (LONG TERM MEMORY)

సహజమైన జ్ఞాపకశక్తి ఏమిటంటే నిజజీవితంలో తప్పనిసరిగా గుర్తు వచ్చే విషయాలన్నమాట అంటే మన తల్లిదండ్రులు గాని ఇతర బంధువులను గాని గుర్తు పెట్టుకోవడం వంటిది. అలాగే ఆకలేసినప్పుడు భోజనం చేయాలని, దాహమేసినప్పుడు నీళ్లు తాగాలని, నిప్పు ముట్టుకుంటే కాలుతుందనితెలియడం, నీళ్లలో పడితే మునిగిపోతామని, కరెంటు వైర్లు పట్టుకుంటే షాక్ కొడుతుందని, ఇలా కొన్ని విషయాలు ఒకసారి వింటే చాలు మనకి ఎప్పుడు గుర్తుంటాయి. ఇలాంటివే సహజమైన జ్ఞాపకశక్తి విషయాలు అంటారు.

రెండవది స్వల్పకాలిక జ్ఞాపకశక్తి అంటే ఒకసారి మాత్రమే కలిసిన వ్యక్తులు, గాని చూసిన ప్రదేశాలు, చదివిన పాఠాలు లాంటివి అన్నమాట. ఇవి ఖచ్చితంగా గుర్తు ఉంటాయో గుర్తుండవో అని చెప్పలేం. మరి విచిత్రంగాను వికారంగానో లేదంటే విశిష్టంగానో ఏదైనా జరిగితే తప్ప వాటిని మనం గుర్తుపెట్టుకోలేం. కాబట్టి ఏదైనా విషయం ఒకటి రెండుసార్లు చూసి కూడా మర్చిపోతే అది మతిమరుపు లోకి రాదు.

మూడవది దీర్ఘకాలిక జ్ఞాపకశక్తి ఇది చాలా ముఖ్యమైనది ఇది మనకు ఇష్టమైన అభిమానం ఆసక్తి ప్రేమ కలిగిన బట్టి ఉంటుంది. మనకి ఏదైనా పాఠం నాలుగైదు సార్లు చదివితే గుర్తుంటుందిఅలాగే ఏదైనా

పనిని నాలుగైదు సార్లు చేస్తే కచ్చితంగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**అతిమరుపు – మతిమరుపు**

పట్టాభిరామ్ గారు మన గురించి ఏం చెప్పారంటే పాటలు అన్న పరీక్షలు అన్న స్టూడెంట్స్ కి చాలా టెన్షన్ వస్తుంది ఈ భయం ప్రతి సంవత్సరం ఉంటూనే ఉంటుంది. ఈ అర్థం లేని భయమే కన్ఫ్యూషన్ లోకి మారుస్తుంది. ఇలాంటి ఒక విషయం గురించి వైజాగ్ లో పట్టాభిరామ్ గారిని ఒక స్టూడెంట్ కలిసి నేను ఇంటర్ చదువుతున్నాను. ఈ మధ్య నాకు తెలియకుండానే చిత్రమైన జబ్బు బయలుదేరింది ఫిజిక్స్ క్లాస్ అయితే కెమిస్ట్రీ , కెమిస్ట్రీ క్లాస్ అయితే కెమిస్ట్రీ బాగానే తీసుకువెళ్తున్నాను కానీ ముందు చెప్పినట్టు ఫిజిక్స్ అప్పుడు కెమిస్ట్రీ ఎందుకు పట్టుకు వెళుతున్నాను? అని ప్రశ్నించాడు.

అప్పుడైనా బహుశా నీకు ఫిజిక్స్ అంటే అంతగా ఇష్టం లేదనే విషయం నీ మనసుకు తెలుసు. అందుకే దాని గురించి ఇకనుండి ఆలోచించకుండా ఫిజిక్స్ నాడు కెమిస్ట్రీ పుస్తకం, కెమిస్ట్రీ నాడు ఫిజిక్స్ పుస్తకం మర్చిపోకుండా తీసుకెళ్లండి.ఇలా చేసినప్పుడు మీ మనసు మీకు కరెక్ట్ చెప్పిన దానికి ఎదురు తిరగండి. వారం రోజుల తర్వాత ఆటోమేటిక్గా మీ అలవాటు మారుతుంది. దీన్ని సైకాలజీలో ఇంటెన్షనల్ మిస్టేక్ అంటారు అని స్టూడెంట్ కి చక్కగా వివరించారు.

అలాగే మనం చదువుకున్నప్పుడు కొన్ని పాఠాల్లో మనం కొన్ని కొండ గుర్తులు, బండ గుర్తులను తయారు చేయాలి. జ్ఞాపకశక్తికి **ఎక్రోనిమ్** అనే పద్ధతిలో పరిష్కారం ఉంది. అంటే ఈ పద్ధతిలో కొన్ని పదాలలో వాటికున్న మొదటి అక్షరాలను తీసుకొని వాటిని ఒక పదంగా చేసుకోవాలి. ★ఉదాహరణకు ఇంద్రధనుస్సు గురించి అందరికీ తెలుసు. దానిలో ఏడు రంగులు ఉంటాయి కానీ అవి ఏవే రంగులను చెప్పమనేసరికి బుర్ర గోక్కుంటారు.

అలాగా గుర్తుపెట్టుకోవడానికి **విబ్జియార్**అనే పదాన్ని తయారు చేయడం జరిగింది. అంటే వాటిని విడదీస్తే ఒక్కొక్క పదానికి ఒక్కొక్క రంగు వస్తుంది. VIOLET, INDIGO,BLUE, GREEN,YELLOW,ORANGE,RED. ఇంగ్లీష్ పదాలలో ఉన్న మొదటి అక్షరాన్ని అంతా కలిపితే**విబ్జియార్** అవుతుంది. ఇలాంటి పదాలు గనుక మనం తయారు చేసుకుంటే మన మైండ్ కు కొంచెం శ్రమ తగ్గించవచ్చు మనం కూడా క్లాసులో పాఠాల్లో ఈ చిట్కాని చాలా సందర్భాల్లో ఉపయోగించవచ్చు.

పట్టాభిరామ్ గారు ఈ టెక్నిక్ ని ఉపయోగించి భారత రాజ్యాంగం కల్పించిన ఆరు హక్కుల గురించి ఒక పదం తయారు చేశారంట.అది E FREE CONSTITUTION. ఇది గుర్తుంచుకుంటే చాలు. వాటిని విడదీస్తే –

E= EQUALITY

F = FREEDOM

R = RELIGIOUS RIGHT

E = EXPLOITATION

E = EDUCATION & CULTURE

CONSTITUTION అంటే CONSTITUTIONAL REMEDIES. ఇలాగా మనం కూడా పదాలతో బండ గుర్తులు తయారుచేసుకోవచ్చు .

పట్టాభిరామ్ గారు జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి ఎలాంటి మందులుఏమీలేవు. దానికి కేవలం పోషకాహారం తీసుకుంటే చాలు. జ్ఞాపకశక్తి మనలోనే ఉంది దానిపై నిర్లక్ష్యం వల్లనే మతిమరుపు వస్తుంది .శ్రద్ధగా చదివితే అన్ని ఎప్పటికీ గుర్తుంటాయి అని చెప్పారు.

**అలాగే మర్చిపోతానని ఆలోచన మర్చిపోండి. అలా చేయకపోతే చదివి కూడా మర్చిపోయాను అనే భ్రమ అది కలిగిస్తుంది. మీరు పరీక్ష తప్పక పాస్ అవుతారు. మీరు కూడా స్కై వాకింగ్ చేయడం వజ్రాసనం వేయడంతో పాటు, తల మీద**

జుట్టు తగ్గించి రోజుకు కొబ్బరి నూనె రాసుకోండి. మీరు కూడా జీనియస్ అవ్వగలరు బాగా శ్రద్ధగా చదవండి అని చెప్పారు.

ఈరోజుల్లో చాలా మంది స్టూడెంట్స్"మేము చాలా కష్టపడి చదువుతున్నాము అయినా ర్యాంకు రావడం లేదు" అని చెబుతున్నారు. నిజానికి వారు ఇష్టంతో చదివితే ర్యాంకు తప్పదు.

మనం ఎలాగైతే సెల్ ఫోన్ కానీ, సినిమాలు కానీ,క్రికెట్ కానీ ఎంతో ఇష్టంతో చూస్తాము. అలాగే చదివేటప్పుడు కూడా కష్టం అనే మాట వదిలేసి ఆ చదువును ఇష్టంతో చదివితే దానికి ఫలితం ఉంటుంది.

పట్టాభి రామ్ గారు ఈ పుస్తకంలో స్టూడెంట్స్ కి సంబంధించిన ఎన్నో విషయాలు చక్కగా తెలియజేశారు. అలాగే పుస్తకంలో ఉన్న పాఠాన్ని ఏ రీతిలో చదివితే ఎలా గుర్తుంటుందో అని చక్కగా వివరించారు.

అందుకే చదివినది కొంచమైనా ఇష్టంతో చదివితే అది ఎప్పటికీ గుర్తుంటుంది. ఎంతో చక్కని పేరు ఈ పుస్తకానికి పెట్టారు. "కష్టపడి చదవొద్దు ఇష్టపడి చదవండి"

ధన్యవాదాలు

–బి. నాగ వాసంతి

"ప్రతిబింబించకుండా చదవడం జీర్ణించుకోకుండా తినడం లాంటిది." –ఎడ్మండ్ బర్క్

"పెళుసైన ఆలోచనను విచ్ఛిన్నం చేయకుండా పరిశీలించగల ఏకైక ప్రదేశం పుస్తకం." –ఎడ్వర్డ్ మోర్గాన్

"చివరి పేజీని తిప్పినప్పుడు మీరు మంచి పుస్తకాన్ని చదివారని మీకు తెలుసు మరియు మీరు స్నేహితుడిని కోల్పోయినట్లు అనిపిస్తుంది."–పాల్ స్వీనీ

"పుస్తకాలు ప్రమాదకరమైనవి కావచ్చు. ఉత్తమమైన వాటిని 'ఇది మీ జీవితాన్ని మార్చగలదు' అని లేబుల్ చేయబడాలి." –హెలెన్ ఎక్స్లీ

"మీకు తెలియనిది గొప్ప పుస్తకం అవుతుంది." –సిడ్నీ స్మిత్

**"మంచి పుస్తకానికి ముగింపు ఉండదు." –RD కమ్మింగ్**

"తమతో పుస్తకం తీసుకురాని వారిని ఎప్పుడూ నమ్మవద్దు." –డేనియల్ హ్యాండ్లర్

"ఒక పాఠకుడు చనిపోయే ముందు వెయ్యి జీవితాలను జీవిస్తాడు. ఎప్పుడూ చదవని మనిషి ఒక్కడే జీవిస్తాడు. –జార్జ్ మార్టిన్

**"పుస్తకాలు ప్రత్యేకంగా పోర్టబుల్ మేజిక్." –స్టీఫెన్ కింగ్**

"మంచి నవలలో ఆనందాన్ని పొందని వ్యక్తి, అది పెద్దమనిషి లేదా స్త్రీ అయినా, సహించలేని మూర్ఖుడిగా ఉండాలి." –జేన్ ఆస్టెన్

"అందరూ చదివే పుస్తకాలను మాత్రమే మీరు చదివితే, అందరూ ఏమి ఆలోచిస్తున్నారో మీరు మాత్రమే ఆలోచించగలరు." –హరుకి మురకామి

"మానవుడు కనిపెట్టిన అత్యంత సాంకేతికంగా సమర్థవంతమైన యంత్రం పుస్తకం." – నార్త్రోప్ ఫ్రై

"పుస్తకాలు మన ఏకాంతంలో మనకు మద్దతునిస్తాయి మరియు మనకు భారంగా ఉండకుండా ఉంచుతాయి." –జెరెమీ కొల్లియర్

"పుస్తకాలు అంతిమ డంపీస్: వాటిని కింద ఉంచండి మరియు అవి మీ కోసం ఎప్పటికీ వేచి ఉంటాయి; వారి పట్ల శ్రద్ధ వహించండి మరియు వారు ఎల్లప్పుడూ మిమ్మల్ని తిరిగి ప్రేమిస్తారు. జాన్ గ్రీన్

"మీరు ఖచ్చితంగా తెలుసుకోవలసిన ఏకైక విషయం లైబ్రరీ యొక్క స్థానం." –ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

**"మంచి పుస్తకాల నుండి లోతుగా త్రాగండి." –జాన్ వుడెన్**

"సంస్కృతిని నాశనం చేయడానికి పుస్తకాలను కాల్చాల్సిన అవసరం లేదు. ప్రజలు వాటిని చదవడం మానేయండి. –రే బ్రాడ్‌బరీ

"మానవులు మాయాజాలం చేయగలరని ఒక పుస్తకం రుజువు." –కార్ల్ సాగన్

**WORLD BOOK DAY 23-04-2023**

## షాయర్సాబ్

సౌమ్య, 1BHC
డి.అర్.జి.ప్రభుత్వకళాశాల
తాడేపల్లిగూడెం

కవిపరిచయం

పుట్టిందిదిగువమధ్యతరగతికుటుంబంలో.

పెరిగింది, తిరిగిందిహైదరాబాద్పరిసరాలలో.

పడింది, లేచిందిఈపురాతనగల్లీలసౌందర్యంలో

ఓడింది, గెలిచిందిపాతబస్తీనగీషాలలో .

చదివిందిలాగ్రాడ్యుయేషన్

ఉద్యోగంచేసిందిఒకకేంద్రప్రభుత్వకార్యాలయంలో

కవిత్వంరాయడంతప్పమరోప్రక్రియరాదు!

మనుషులనుప్రేమించడంతప్పఇంకోవిద్యతెలియదు!

జననం – 5 డిసెంబర్ 1954

పేరు – ఆశారాజు

కలంపేరు – రాజాహైదరాబాదీ

(ఈపేరుఇప్పటికీఒకపుస్తకానికిమాత్రమేవాడుకొన్నారు)

భార్య – ఎన్. సీతాదేవి (కస్తూరి)

పిల్లలు – శైలి,రచిత

తల్లిదండ్రులు –యశోదమ్మ ,వెంకయ్య

పెంచినతల్లిదండ్రులు – పెద్దక్కయ్య, సుశీలాబాయి

రచనలునేపథ్యం

1991 దిశ

1993ఒకతడిగీతం

1998సారంగి

2001చిల్మన్

2002బద్నాం

2002

మామూలుగా

2003 ఉత్సవం

2005సర్వాంతర్యామి

2005గల్లీ

2006బహుమానం

2007రాజూగైడ్

2008బగరు

2009పాగల్లాయర్

(రాజాహైదరాబాదికలంపేరుతో). 2010

ఇప్పుడు 2011 ఎపోయెట్

ఇన్హైదరాబాద్ 2012నూతనపరిచయం

2013కళలతోప్రయాణం

2016ఇదేదోనెమలినీడలాఉంది.

2018షాయిర్సబ్2022

అనువాదాలు

1. సూర్యునిగెగజ్జెయకట్టి

కన్నడ : డా. శివకుమార్కాంప్లి

2. చార్మినార్మత్తు,ఇతరకవితగళు

కన్నడ : ఆర్. రత్నయ్య ,షిమోగ

3. Asha Raju's celebration and other poems translated by T.S.chandramouli

కవిగురించివ్యాసాలు

1. ఆశారాజుకవితావైభవం,రచన : సౌభాగ్య

అవార్డులు

1. ఫ్రీవర్స్ ఫ్రంట్అవార్డు (నేపథ్యం)

2. తెలుగుయూనివర్సిటీసాహిత్యపురస్కారం (ఒకతడిగీతం)

3. సాహితీగౌతమిసినారెకవితపురస్కారం (ఒకతడిగీతం)

4. హైదరాబాద్బార్సెసాల్ , దక్కన్కవితోత్సవాల్లోతెలుగుకవిగాఅవార్డు (1591 – 1991)

5. ఉమ్మడిశెట్టికవితాపురస్కారం (దిశ)

6. కామిశెట్టికవితాపురస్కారం (ఒకతడిగీతం)

7. విశ్వకళాపీఠంస్నేహనిధిపురస్కారం (సారంగి)

8. అల్లూరిసీతారామరాజుకళాపీఠం 'కవితారమ' పురస్కారం (రాజూగైడ్)

9. ఆంధ్రప్రదేశ్ప్రభుత్వం, సాంస్కృతికశాఖశ్రీనందననామసంవత్సరఉగాదిసాహిత్యవిశిష్టపురస్కారం – 2012

10. విమలశాంతి – సాహిత్యపురస్కారం (ఇప్పుడు)– 2012.

11. రమ్యసాహితీసమితి, పెనుగొండకవితాపురస్కారం (ఇప్పుడు)

12.తెలంగాణరాష్ట్రప్రథమవార్షికోత్సవంసందర్భంగా 2 జూన్ 2015నహైదరాబాద్, రంగారెడ్డిజిల్లాలసాహిత్యసంబరాలసందర్భంగాతెలంగాణప్రభుత్వంచేఉత్తమకవిగాసన్మానం.

13.తెలంగాణరాష్ట్రప్రభుత్వజిల్లాస్థాయిసాహిత్యంలోకవితాపురస్కారం – 2016

14. తెలంగాణరాష్ట్రఅవతరణఉత్సవం – 2017లోరాష్ట్రస్థాయిఉత్తమకవిపురస్కారం.

15. విమలసాహితీసమితిజీవనసాఫల్యపురస్కారం – 2018

16.తెలుగుభాషాచైతన్యసమితిద్వారాసాహిత్యకుటీరం,మహాకవిశ్రీశ్రీజయంతిసందర్భంగాశ్రీశ్రీపురస్కారం – 2018

17. తెలంగాణభాషసాంస్కృతికశాఖ, శృతిలయ్ఆర్ట్స్అకాడమి, దాశరధి –

సినారెజయంతిసందర్భంగాసినారె – సాహితీపురస్కారం – 2018

కవిత్వం – నిర్వచనాలు

పాశ్చాత్యవిమర్శకుల్లోఎక్కువమందిఅనుభూతి,ఆవేశాలనుఆధారంగాచేసుకునికవిత్వస్వరూపస్వభావాలు నిర్ణయించారు.వర్డ్స్వర్త్ "poetry is the overflow of powerful feelings" తీవ్రఅనుభూతులస్వచ్ఛందవిజృంభణయేకవిత్వమన్నాడు.

జె.ఎస్.మిల్ "But the thoughts and words in which emotion spontaneously embodied itself"– ఆవేశంస్వచ్ఛందంగాశబ్దార్థాలుగారూపొందుంటే కవిత్వంఅన్నాడు.

జాన్రిస్కన్ "The suggestion by the imagination of noble grounds for the noble emotions" ఊహద్వారాఉదాత్తవేశాలకుఉత్తమఆలంబనంకల్పించేదికవిత్వమన్నాడు. ఇదికవిత్వంయొక్కనిర్వచనం

షాయర్నాబ్ఆశారాజుగారికవిత్వంషాయర్నాబ్.ఈపుస్తకాన్నిచదువుతున్నప్పుడువాటిలోభావాలుచాలాలోతుగాఅర్థానిచ్చాయి.

ఆయనజీవితంలోజరిగినప్రతీసంఘటనను ఒక్కొక్కకవిత్వంలోవివరించారు. అలాఒక్కోకవిత్వంలోఒక్కోవిధంగాఅర్థాన్నిచ్చేవి.ఒకసారిఆయనచేతికితెల్లదస్తీదొరకడం. అదికన్నీళ్ళతోనిండినదస్తీఅనిఅర్థమైంది.ఎవరోఏమోదాచుకున్నగాయాలమూటనుదారిలోపరధ్యానంగాపారేసుకున్నారుఅనిపించింది.అదితీసుకోవడానికిబాధఅనిపించిదాన్నిఅక్కడేవిడిచిపెట్టివెళ్లడం.ఇలాఅయినజీవితంలోజరిగినప్రత్యేకమైనసంఘటనలనుకవిత్వరూపంలోవర్ణించారు.ఇంకొన్నికవిత్వాల్లోవారితల్లిదండ్రులకు దూరమైనసంఘటనలనుగుర్తుచేసుకోవటం. కానీఆశారాజుగారికివాళ్ళఅమ్మంటేచాలాఇష్టంఅనినాఅభిప్రాయం. ఎందుకంటేవారిఅమ్మతోచాలావిడువలేనిఅన్యోన్యమైనసంబంధంకలిగిఉన్నారు. చిన్నప్పటిజ్ఞాపకాలేకానీ, చిన్నచేష్టలేకానీ ,సంతోషపెట్టడం, చికాకుతెప్పించేసందర్భాల్లోఇలాఅయినతనఅమ్మతోఉన్నసంబంధాన్నిపరిచయంచేశారు.

కవిత్వాన్నికూడా ఒకకవిత్వంతోబాగావర్ణించారు.కవిత్వంచదివితేచిన్నపిల్లలనుముద్దుపెట్టినట్లుండాలి. శత్రువులకుముఖంమీదగుద్దినట్టుఅనిపించాలి. కవిత్వంచదివితేఅమ్మకాళ్ళకుమ్రొక్కినట్టుండాలిఅనివర్ణించారు.నాన్నగురించిచెప్పినమాటలుఏమిటంటేనాన్నంటేగాయాలనుదాచుకొనినవ్వుతూతిరిగేవాడు.నాన్నంటేఎప్పుడుఏంకావాలోఅడగలేనివాడు.నాన్నంటేపిల్లలకుదూరమవుతాడేమోఅవకాశాలువదులుకొన్నవాడునాన్న.ఇలాఒక్కొక్కదానిగురించిచాలాలోతైనఅనుభూతికలిగిమాట్లాడినమాటలు,వాటిలోనాకునచ్చినవాటినిస్వీకరించినేనువ్రాయగలిగినాను.....నేనుఇవన్నీనాసొంతఆలోచనలతోరాస్తున్నవి.....కొన్నిచదివినప్పుడు నాకుకలిసినఅభిప్రాయాలనుఈవిధంగారాస్తున్నాను.

1."దూరమేమిగిలింది".

చదువులుచదివినంతకాలంలోతల్లిదండ్రులకేగానీ, ఊరికేగానిదగ్గర్లోనేఉన్నాను. కానీ, ఉద్యోగందొరికాకతల్లిదండ్రులనీ, అన్నిటినివిడిచివెళ్లాలనిలేకపోయినా, తప్పకవెళ్ళవలసివచ్చింది.

ఆసమయంలోతల్లిదండ్రులకిదూరంగాఉన్నాను.

కానీఇప్పుడునేనుబ్రతకడానికిఅన్నిసమృద్ధిగాఉన్నాయి. భార్యఉంది, సంతానంఉంది, వస్త్రాలుఉన్నాయి, ఇల్లుఉంది,

సౌలభ్యంఉంది,అన్నీఉన్నాయి.గడిచినవిలువైనఘడి యలుకూడాదూరమయ్యాను.కానీ,తల్లితండ్రులతోగడి పేసమయంనాకులేదు.అప్పట్లోవాళ్లతోఉండడానికిఉ ద్యోగంఅడ్డొచ్చింది.ఇప్పుడుసమయాన్నిగడుపుదామం టేవారేలేకుండాపోయారుఅంటూరాసినకవితఅంతటి లోఆచిన్నచివరిమాట,
తనతల్లిదండ్రులనుదృష్టిలోఉంచుకొనిరాసినదిఆచివరి మాటఏమిటంటే....

★అప్పుడేమోఉండనీయకుండా
నన్నుదూరంపంపించారు
ఇప్పుడేమోవాళ్ళుఉండకుండా
నాకుదూరంగావెళ్లిపోయారు★

ఈమాటనాకుచాలానచ్చింది.ఆకవితనిచదివినప్పుడు ఈచివరిమాటఎందుకోనన్నుఆకట్టుకుంది.
దీనినివివరించాలనేఆలోచనరావడంతోఇలామాట్లాడ గలిగాను. చివరికి "దూరమేమిగిలింది".
ఇంకొకకవిత్వంలోప్రకృతినిగురించిచాలాచక్కగావ ర్ణించారు.

**2."ఏవరినడుగుతాం?"**

మనకిదాహంవేస్తేనీళ్లుత్రాగుతాం,
కానీఆనీళ్లకేగొంతుఎండితేదేనినిఅడుగుతాం_ _
ఎండలోఉన్నప్పుడుఅలసటవస్తేనీడఉన్నచోటికివెళ్తాం,
కానీఆనీడకేఅలసటవస్తేఎక్కడికివెళ్లితీర్చుకుంటాం.
మనంగాయపడితేగాయాన్నిమాన్పించడానికిఆకుపస రవేస్తాం.
కానీఆకేగాయపడితేదేనిదగ్గరికివెళ్లిఅడుగుతాం.
అలాప్రకృతినిదేనినిగురించిఅవగాహనలేకుండా,
ఆలోచనలేకుండా, వదిలేసి,
నిర్లక్ష్యంచేస్తేఆప్రకృతితిరిగిప్రళయాన్నిఅనుకొనిరీతు ల్లోసృష్టించగలిగితేవచ్చేతుఫాన్లుకావచ్చు,
ప్రళయాల్లేకావచ్చు. ఏవిధంగాఅడ్డుకోగలం,
అనివర్ణించారు.
నిజంగానేప్రకృతిప్రళయాన్నిసృష్టిస్తే....!
తట్టుకునేశక్తిమనకుఏమాత్రంఉండదు, లేదు.
ఎందుకంటేమనజీవితంప్రకృతినిచాలావిషయాల్లోము డిసంబంధంకలిగిఉంటుంది.
కానీఆప్రకృతికేకొరతవచ్చి,
ప్రళయాన్నితీసుకొస్తేదాన్నిఎదుర్కోవడానికిఏమాత్రం సరిపోలేమనిఈకవితయొక్కఉద్దేశం.

★ దాహంవేసినప్పుడు
నీళ్లుతాగుతాం
నీళ్లకేగొంతెండిపోతే
ఏనదినిఅడుగుతాం
ప్రయాణంలోదెబ్బతగిలితే
ఆకుపసరరాసుకుంటాం.
ఆకురాలిగాయపడితే
ఏమందులువాడతాం.

ప్రతిదాన్నిపట్టించుకోకుండా
ప్రకృతినినిర్లక్ష్యంచేస్తున్నాం
ప్రకృతేప్రళయాన్నిసృష్టిస్తే
వచ్చేతుఫాన్లనుఎట్లాఅడ్డుకుంటాం...? ★

మరోకవిత్వంలోఅయనవర్ణించిందిఏంటంటే.....

**3."ఇదిమంచిదే"**

ప్రస్తుతకాలమందుఉన్నవ్యక్తులతోపోల్చుకుంటేఆశా రాజుగారుపరిచయంచేసినరెండురకములుకలిగినవ్య క్తులుఘర్వాలేదుఅనిపించింది.
1.ఒకమనిషిఇంకొకవ్యక్తిదగ్గరికివెళ్లడానికిమితిమీరిన ప్రేమైనాతనమనసులోకలిగిఉండాలి.
లేదాఏదైనాఒకవ్యక్తినుంచికోరుకునేపెద్దఅవసరమైనా అయ్యుండాలి.
ఉదాహరణకుఒకవ్యక్తికిమరొకవ్యక్తిపైనఅంతులేనిప్రే మఉన్నప్పుడుఎట్లాంటిపరిస్థితుల్లోనైనాతప్పకవెళ్లడాని కిచూస్తాడు.

ఒకవ్యక్తికిమరొకవ్యక్తిఅవసరంఉన్నప్పుడుఆవ్యక్తికూడా ఎట్లాంటిపరిస్థితుల్లోనైనాతప్పకవెళ్లడానికిచూస్తాడు.
2.ఒకమనిషిమరొకమనిషికోసంఎదురుచూడటానికై నా అత్యంత ప్రేమ లేదా గౌరవం, అయినా కలిగి ఉండాలి లేదాఆ వ్యక్తి మరొక వ్యక్తి కోసం ఎదురు చూడటానికి అతను దేని కోసమైనా ఆశపడి ఉండాలి.
ఇదికూడాఅంతే.....!
ఒకవ్యక్తికోసంఎదురుచూశారుఅంటేవారిపైనఅంతులే నిఅపారమైనప్రేమైనాకలిగిఉండాలిలేదాఒకవ్యక్తినుం చిఏదైనాబాగాఆశపడిఉండాలి.
దీనినిబట్టిచివరగాచెప్పినమాటఏంటంటే.....
ప్రస్తుతమందున్నకాలంలోకొందరివ్యక్తులమనసులువే ర్వేరుమనోభావాలనుకలిగినవారితోపోలిస్తేఇదిఎంతో కొంచమైనామంచిదిఅనిపించిందిఅనిఆయనఅభిప్రా యంతోమాట్లాడారు.
మొదటిది ఒకవ్యక్తి దగ్గరికి వెళ్లేవిషయం గురించిమాట్లాడితే –
రెండవది–ఆవ్యక్తి కోసం ఎదురు చూడటం గురించి మాట్లాడారు
ఇలాఈకవిత్వంలోనన్నుఆకర్షించినమాటలుఇవి.....
★ ఒకరు
ఇంకొకరిదగ్గరికివెళ్లడానికి
ఎంతోకొంతప్రేమైనాఉండాలి
లేదాఏదైనాఅవసరమైనాపడాలి.
ఈరాతిమనుషులుఉన్నకాలంలో
ఇదిఎంతైనా
ఎంతోకొంతమంచిదేకదా! ★
ఈవిధంగాఒక్కొక్కకవిత్వంలోనాకునచ్చినచిన్నమాట లుతీసుకునినాకున్నఅభిప్రాయంబట్టివివరించాను.

## ఆధునిక కవితా ఎర్ర బావుటా శ్రీ శ్రీ

**సేకరణ డా.గుండ్లూరు వెంకట రమణ తెలుగు అధ్యాపకులు**
**శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల**
**గణపవరం పశ్చిమ గోదావరిజిల్లా AP-534198**

**తెలుగు సాహిత్య చరిత్రలో శ్రీ ఎస్ఆర్ పేరు వినని చదవని వారుండరు.శ్రీ శ్రీ కవిత్వం ఓ జలపాతం ,ఉప్పొంగే సముద్ర తరంగముల ఘోష .** శ్రీశ్రీ అని పిలవబడే **శ్రీరంగం శ్రీనివాసరావు** (ఏప్రిల్ 30, 1910 – జూన్ 15, 1983) ప్రముఖ తెలుగు కవి. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ప్రసిద్ధుడు. ఆయన హేతువాది, నాస్తికుడు. మహాప్రస్థానం అతని రచనల్లో ప్రసిద్ధమైనది.

శ్రీ శ్రీ 1910 ఏప్రిల్ 30న పూడిపెద్ది వెంకటరమణయ్య, అప్పలకొండ దంపతులకు జన్మించాడు. శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది.ప్రాథమికవిద్యాభ్యాసం విశాఖపట్నంలో చే సాడు.1925లో ఎస్ ఎస్ ఎల్సి పాసయ్యాడు.అదే సంవత్సరంవెంకటరమణమ్మతోపెళ్ళిజరిగింది.1931 లో మద్రాసు విశ్వవిద్యాలయంలోబి.ఏ(జంతుశాస్త్ర ము) పూర్తి చేశాడు.

1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ట్రేటరుగా చేరాడు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరాడు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసాడు. 1933 నుండి 1940 వరకు అతను రాసిన మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు,గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను

సంకలనం చేసి మహాప్రస్థానమనేపుస్తకంగా ప్రచురించాడు.తెలుగుసాహిత్యపు దశనూ,దిశనూమార్చిన పుస్తకం అది.

1947లో శ్రీ శ్రీ మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డాడు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాశాడు. పిల్లలు లేని కారణం చేత 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నాడు.1956లో సరోజను రెండవ వివాహం చేసుకున్నాడు.రెండవ భార్య ద్వారా ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు కలిగారు.

1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించాడు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో అతని ఆరోగ్యం దెబ్బతిని కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో శ్రీశ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన జరిపాడు. ఉద్యమకారులు ప్రదర్శనకు భంగం కలిగించడానికి ప్రయత్నించినా ఆగక తమ ప్రదర్శనను కొనసాగించాడు.

వివిధ దేశాల్లో ఎన్నోమార్లు పర్యటించాడు. ఎన్నో పురస్కారాలు పొందాడు.కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు,మొదటి"రాజా లక్ష్మీ ఫౌండేషను"అవార్డు వీటిలో కొన్ని.అభ్యుదయ రచయితల సంఘానికి(అరసం)అధ్యక్షుడిగాపనిచేసాడు.1970 లో అతని షష్టిపూర్తి ఉత్సవం విశాఖపట్నంలో జరిగింది. ఆ సందర్భంగానే అతను అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది.కొంతకాలం క్యాన్సరు వ్యాధి బాధకు లోనై 1983 జూన్ 15న శ్రీశ్రీ మరణించాడు.

**సాహిత్య కృషి :** తన రచనా వ్యాసంగాన్ని తన ఏడవ యేటనే ప్రారంభించాడు. తన మొదటి గేయాల పుస్తకం ఎనిమిదవ యేట ప్రచురింపబడింది. అందుబాటులో ఏదుంటే అది – కాగితం గాని, తన సిగరెట్ ప్యాకెట్ వెనుక భాగంలో గాని రాసేవాడు. తన 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించాడు. ఈ రచనను సాంప్రదాయ పద్ధతిలోనే రాసాడు. తరువాతి కాలంలో సాంప్రదాయికమైన గ్రాంధిక శైలి, ఛందస్సు వంటి వాటిని పక్కన పెట్టి వాడుక భాషలో మాత్రా ఛందస్సులో కవిత్వం రాశాడు. ఇలాచేయడం "గురజాడ అడుగుజాడ" అని అతను అన్నాడు .

1950లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగాప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథునిరథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలను రచించాడు. మహాప్రస్థానం వంటి గీతాలన్నీ మార్క్సిజం దృక్పథంతో రాసినవే అయినా అవి రాసేనాటికి మార్క్సిజం అనేది ఒకటుందని అతనికి తెలియదు. 1981లో లండన్ లో ప్రచురితమైన మహాప్రస్థానం (శ్రీశ్రీ స్వదస్తూరితో దీనిని ముద్రించారు, దానితో పాటు శ్రీశ్రీ పాడిన ఈ కావ్య గీతాల క్యాసెట్టును కూడా వెలువరించారు) కు ముందుమాటలో అతను ఈ విషయం స్వయంగా రాసాడు.

"ఈ వాస్తవాలన్నింటికీ నేను స్పందించినా, ఇలాంటి రచనలను 'సామాజిక వాస్తవికత ' అంటారనీ, దీని వెనుక దన్నుగా మార్క్సిజం అనే దార్శనికత ఒకటి ఉందనీ అప్పటికి నాకు తెలియదు. ఇప్పుడొక్కసారి వెనక్కు తిరిగి చూసుకుంటే, మహాప్రస్థాన గీతాల లోని మార్క్సిస్టు స్ఫూర్తి, సామాజిక స్పృహా యాదృచ్ఛికాలు కావని స్పష్టంగా తెలుస్తోంది."

ప్రాసకూ, శ్లేషకు శ్రీశ్రీ పెట్టింది పేరు. అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటి. "వ్యక్తికి బహువచనం శక్తి" అనేది అతను సృజించిన మహత్తర వాక్యమే! శబ్ద ప్రయోగంలో నవ్యతనుచూపించాడు. ప్రగతివారపత్రికలో ప్రశ్నలు, జవాబులు (ప్రజ) అనే శీర్షికను నిర్వహించాడు. పాఠకుల ప్రశ్నలకు సమాధానాలిచ్చే శీర్షిక అది. చతురోక్తులతో, శ్లేష లతో కూడిన ఆ శీర్షిక బహుళ ప్రాచుర్యం పొందింది.

ఇతడు మద్రాసులో ఉండడంతోనూ, ఆధునిక కవి కావడంతోనూ సినిమావారి పరిచయం బాగా వుండేది. ప్రత్యక్షంగా సినిమాలతో సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం వుండేది. 1950లోఆసంబంధంపూర్తిగాప్రత్యక్షమయ్యింది. తెలుగులోమొట్టమొదటిడబ్బింగ్సినిమా ఆహుతికి ఇతడు మాటలు, పాటలు వ్రాశాడు. ఇది హిందీ చిత్రం "నీరా ఔర్ నందా"కి ఈ సినిమా తెలుగు అనువాదం. కవిత్వంలో రకరకాల ఫీట్లు చెయ్యడం ఇతడికి తెలుసు కాబట్టి డబ్బింగ్ ఫీట్ కూడా ఇతను చేయగల సమర్థుడని ఈ అవకాశం దక్కింది. ఇది డబ్బింగ్ సినిమా అయినా దీనిలో శ్రీశ్రీ మంచి పాటలు వ్రాశాడు. ఈ పాటల మూలంగానే ఇతడికి రోహిణి సంస్థలో హెచ్.ఎం.రెడ్డి నెలకు 300 రూపాయల జీతమిచ్చి ఇతనిని ఆస్థాన రచయితగా వేసుకున్నాడు. నిర్దోషి సినిమాకు కొన్ని పాటలు వ్రాశాడు. మూనాన్ ప్రపంచం అనే సినిమా తీస్తూ ఇతడిని రచయితగా నెలకు 200 రూపాయలు జీతంతో నియమించుకున్నాడు. ఆ విధంగా ఇతడికి నెలకు 500 రూపాయలు రాబడి రావడంతో సినిమాలలో స్థిరపడ్డాడు. అలా ఈ ఉద్యోగాలు మూడేళ్ళపాటు సాగాయి.

ఒకసారి ఒక కన్నడ చిత్రానికి తెలుగులో డబ్బింగ్గెలాగులువ్రాయడానికి మైసూరుకు వెళ్ళినప్పుడు అక్కడ ఇతనికి బి.విఠలాచార్యతో పరిచయం కలిగింది. అతను కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగానియమించుకున్నాడు.ఇతడుమైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశాడు. ఇది ప్రపంచ చలనచిత్రలోకంలో ఒక రికార్డు!

తరువాత ఇతడు డబ్బింగ్ రచయితగా, పాటల రచయితగా స్థిరపడ్డాడు. డబ్బింగ్ సినిమాలకు పాటలు, మాటలు వ్రాశాడు. మామూలు చిత్రాలకు కూడా పాటలు వ్రాశాడు. అన్ని రకాల పాటలు ముఖ్యంగా ఉద్రేకం, ఉత్తేజం కలిగించే పాటలు ఇతడు వ్రాశాడు. తెలుగు వారిని ఉర్రూతలూగించిన చాలా సినిమాపాటలను రచించాడు.

అల్లూరి సీతారామరాజు సినిమాకు అతను రాసిన"తెలుగువీరలేవరా"అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి.

ఇతడు స్వయంగా చెవిలో రహస్యం అనే డబ్బింగ్ సినిమాను తీసి నష్టపోయాడు. తరువాత ఇతడు ఉషశ్రీ పిక్చర్స్ అన్నసంస్థను స్థాపించి రుక్మిణీకళ్యాణంఅనే సినిమాను తీయాలని ప్రయత్నించాడుకాని అది సఫలం కాలేదు.

రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసాడు.

వ్యక్తిత్వంలో ఎన్నో విరుద్ధమైన భావాలు, విచిత్రమైన సంఘర్షణలు కనిపిస్తాయి. అతను

మొత్తంగా బహిర్ముఖుడు. తీవ్రవిమర్శలకు, పసితనపు మాటలకు సమంగా ప్రసిద్ధుడు. సిద్ధాంతాల గురించి, తోటి కవుల గురించి అతను అభిప్రాయాలు అత్యంత వేగంగా, అతితక్కువ హేతుబద్ధంగా మారుతూండేవి. ఉద్యోగాల్లో ఇమడలేకపోవడం, మొదటి వివాహంలో పిల్లలు కలగకపోవడం, చివరి దశలో దాదాపు 50 ఏళ్ళ వయసు దగ్గరపడ్డాకే రెండో భార్యతో పిల్లలు పుట్టడం, సినిమాల్లో సంపాదించి, మొత్తం కోల్పోవడం, తన అస్థిరత వల్ల సాహితీసంఘాల్లో వివాదాలు రావడం ఇలా ఎన్నెన్నో ఒడిదుడుకులు అతను జీవితాన్ని తాకాయి. అతను గురించి జీవితచరిత్రకారుడు బూదరాజు రాధాకృష్ణ "శ్రీశ్రీతో ఏ కొంతకాలమైనా పరిచయం గల వారెవరైనా అతడు వయసొచ్చిన పసివాడనీ, అమాయకుడైనా చురుకైనవాడనీ, అహంకారి అయినా తలవంచుతుంటాడనీ, విచారణశీలి అయినా తప్పించుకు తిరుగుతాడనీ, ఆకర్షకుడైనా ఏడిపించనూగలడనీ అంగీకరిస్తారు. కొన్ని అభిప్రాయాల విషయంలో అతడు జగమొండి. సరదా పడ్డప్పుడు అతణ్ణి అదుపుచేయడం కష్టం. విపరీతాలోచనా ధోరణిలో ఉన్నప్పుడు అతడు క్రమశిక్షణకు లొంగడు. దాపరికం లేకపోవడం, ఆలోచనలోనూ స్వభావంలోనూ చాటూమరుగూ లేకపోవడం విస్పష్టం. మాటల్లో మాత్రమే అతడు భయంకరుడు. మరో విధంగా పోరాడలేడు. వాస్తవజీవితంలో అతడు సమస్త సాంప్రదాయిక పద్ధతులకూ కట్టుబడ్డాడు. కానీ తన విప్లవభావాలతో వాటినెప్పుడూ వ్యతిరేకిస్తుండేవాడు" వ్యాఖ్యానించాడు.

దాపరికంలేని స్వభావం వల్ల, అదొక చమత్కార ధోరణి అనుకోవడం వల్ల శ్రీశ్రీ స్వపర భేదం లేకుండా కఠోరమైన విమర్శలు, అనవసర వివాదాలకు కారణమైన వ్యాఖ్యలు ఎన్నో చేశాడు. పైగా అతను రాసిన ఆత్మకథ అనంతం సాధారణ పరిస్థితుల్లో ఎవరూ ఊహించని, పాఠకులకు మింగుడు పడని విద్దూరమైన ప్రసంగాలతో నింపాడు. సమాచారం కూడా ఏ సందర్భశుద్ధీ లేకుండా నింపిన రచన అది. ఇవన్నీ కలిసి అతని వ్యక్తిత్వంపై ఎటువంటి వ్యతిరేక ప్రభావాలు వేసినా అతను ఆకర్షణను ఇసుమంతైనా తగ్గించలేదు.

శ్రీశ్రీకి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణకు మధ్య గల స్పర్థ ప్రసిద్ధమైనది. విశ్వనాథ సత్యనారాయణ అంటే శ్రీశ్రీకి ఒకవిధమైన గురుభావం ఉండేది. శ్రీశ్రీ కవిత్వం ప్రారంభించిన సమయంలో అతనిపై విశ్వనాథ సత్యనారాయణ ప్రభావం చాలా గాఢంగా ఉంది. అతని శైలిలో కవిత్వం రాయాలని తీవ్రమైన ప్రయత్నం చేసేవాడు. తాను మద్రాసులో ఉన్న రోజుల గురించి చెప్తూ:**మదరాసులో ఉన్న రోజుల్లో నన్ను బతికించినవారు ఇద్దరే. ఒకరు మున్సిపాలిటీ కుళాయి వాళ్లు, రెండోది విశ్వనాథ సత్యనారాయణ పద్యాలు** అని చెప్పుకున్నాడు.

1934లో శ్రీశ్రీ మహాప్రస్థాన గీతాలు వ్రాస్తున్న సమయంలో కవిత్వాన్ని గురించి, కవి గురించి గొప్ప తాత్త్వికత, వాస్తవికత మేళవించి వ్రాసిన ఆత్మాశ్రయ గేయం "కవితా ఓ కవితా" నవ్యసాహిత్య పరిషత్ వేదికపై చదివాడు. అప్పటి అధ్యక్షుడు, అప్పటికే కవిగా సుప్రఖ్యాతుడు అయిన విశ్వనాథ, నాటి వర్ధమాన కవి అయిన శ్రీశ్రీని ఆనందబాష్పాలతో వేదికపైన నడిచివచ్చి గుండెలకు హత్తుకున్నాడు. ఆ గీతాన్ని ఎంతగానో పొగడి శ్రీశ్రీ కవితా సంకలనాన్ని(మహాప్రస్థానంగా వెలువడింది) తానే ప్రచురిస్తానని, దీనికి ముందుమాట రాయాలని చలాన్ని కోరాడు. ముందుమాట వ్రాయించేందుకు చింతా దీక్షితుల మధ్యవర్తిత్వాన్ని కూడా నెరిపాడు. కానీ అప్పటికి విశ్వనాథ పేరున్న కవే అయినా ఆర్థికంగా ఏ ఆధారంలేక దేశమంతా వాగ్మిగా

తిరుగుతున్న నిరుద్యోగి. వేరొకరి పుస్తకం ప్రచురించగల సమర్థుడు కాదు. ఏవో కారణాల వల్ల మహాప్రస్థానాన్ని అతను ప్రచురించలేదు. నళినీమోహన్ అనే సాహిత్యాభిలాషి ముద్రించాడు. విశ్వనాథ శ్రీశ్రీపై ఇంతగా ఆప్యాయత చూపినా, శ్రీశ్రీకి విశ్వనాథ కవితాశక్తిపై చిన్ననాటి నుంచి ఎంతో అభిమానం (కొన్నేళ్ళు హీరోవర్షిప్) ఉన్నా వారిద్దరి వ్యతిరేక భావాలు విభేదాలు తీసుకుచ్చాయి.భావాలకు మించి విశ్వనాథకున్న కుండబద్దలు గొట్టే మాట,శ్రీశ్రీలోని మాట తూలే లక్షణం మరింత ఆజ్యం పోశాయి. విశ్వనాథ రచించిన రామాయణకల్పవృక్షం గొప్ప రచన కాదని శ్రీశ్రీ అభిప్రాయం.

నిజానికి తన అన్ని రచనల్లోనూ విశ్వనాథకు రామాయణంపైనే అభిమానం ఒక పాలు ఎక్కువ. దీనిని వెక్కిరిస్తూ ఒక్కడైనా రామాయణ కల్పవృక్షం చదివానంటే విశ్వనాథ పొంగిపోతాడనీ, సంస్కృతం రాకున్నా వాల్మీకం అర్థమైంది గానీ తెలుగు వచ్చినా కల్పవృక్షం అర్థంకాలేదని చాలాచాలా మాటలే మాట్లాడాడు. విశ్వనాథకు సంస్కృతం అంత బాగా రాదని చెప్పడం కోసం,సంస్కృతంలో విశ్వనాథ కంటే గుంటూరుశేషేంద్రశర్మ గొప్ప పండితుడు' అని ప్రకటించాడు శ్రీశ్రీ. దీనిపై శ్రీశ్రీ జీవితచరిత్రకారుడు "శ్రీశ్రీకి విశ్వనాథ సంస్కృత పాండిత్యం ఈర్ష్య పుట్టించిందనిపిస్తుందని",లేని పక్షంలో దీనికి మరోకారణంకనిపించదనివ్యాఖ్యానించాడు.తనంతటి మహాకవి వెయ్యేళ్ళవరకూపుట్టడని తనగురించి తానే ప్రకటించుకోగా,శ్రీశ్రీ నిజానికాయన వెయ్యేళ్ళకిందటే పుట్టాడని అన్నాడు.

ఈ వాగ్వాదాలకు పరాకాష్ఠగా మొదటి తెలుగు మహాసభల వివాదం సాగింది. దీనిలో విశ్వనాథ, శ్రీశ్రీ పేరున ఈ మహాసభలను వ్యతిరేకిస్తూ ఒక లేఖ పత్రికలకు విడుదల కాగా తన సంతకాన్ని శ్రీశ్రీయే ఫోర్జరీ చేశారని విశ్వనాథ ఆరోపించారు. ఆ మహాసభలకు విశ్వనాథ హాజరుకాగా, శ్రీశ్రీ వ్యతిరేకించడం, బహిష్కరణకు పిలుపునివ్వడం వల్ల ఒక రాత్రి బొలారం పోలీస్ స్టేషన్లో నిద్రచేశాడు. ఈ ఆరోపణ ప్రత్యారోపణలు వారిద్దరి నడుమ సత్సంబంధాలను పూర్తిగా దెబ్బతీశాయి. మళ్ళీ విశ్వనాథను నన్నయ ఉన్నంతకాలం ఉంటారని, ఐతే తిక్కన-వేమన-గురజాడ అనే కవిత్రయంలో మాత్రం చేరరని వ్యాఖ్యలూ చేశాడు. విశ్వనాథ వారి కిన్నెరసాని పాటలను చివరి వరకూ ప్రశంసించాడు. అతని మరణానంతరం విశ్వనాథను గొప్పగా ప్రశంసిస్తూ "కొండవీటి పొగమబ్బు/తెలుగు వాడి గోల్డునిబ్బు/మాట్లాడే వెన్నెముక/పాటపాడే సుషుమ్న/మాట్లాడే ద్విపద/సత్యానికి నా ఉపద" అంటూ రాసిన కవిత సుప్రఖ్యాతం. చివరి వరకూ వారిద్దరి నడుమ ఒకరు మరొకరి కవితా శక్తులను కొన్ని పరిమితులకు లోబడి ప్రశంసించుకోవడమూ, ఒక్కోమారు బయటపడి ఒకరినొకరు తీవ్రంగా విమర్శించుకోవడమూ, తుదకీ అనురాగం-ద్వేషాల దాగుడుమూతలాట సాగింది.

తనకేది తోస్తే అది నిర్భయంగానే కాక సందర్భశుద్ధి కూడా పట్టించుకోకుండా మాట్లాడడం అటుంచితే శ్రీశ్రీ మాటల్లో ఒకవిధమైన శబ్దాలంకారాలు, చమత్కారాలు దొర్లుతూండేవి. చమత్కార సంభాషణల లోను, శ్లేషల ప్రయోగం లోను శ్రీశ్రీ ప్రసిద్ధి చెందాడు. అతని చెణుకులు ఎన్నో లోకంలో వ్యాప్తిలో ఉన్నాయి. మచ్చుకు కొన్ని:

- ఒక మారు గోరాశాస్త్రి శ్రీశ్రీ తో,"శ్రీశ్రీ! నువ్వేమిటన్నా అనుకో. నా ఉద్దేశం మాత్రం ఇది!ఈనాడుఇండియాలోనిరచయితలందరిక న్నా నేనే గొప్పవాణ్ని" అన్నాడు."నా ఉద్దేశం కూడా అదే!" అన్నాడు శ్రీశ్రీ.

- రైల్వే స్టేషనులో కనపడిన ఒక స్నేహితుడు అతనును అడిగాడు, "ఊరికేనా?" అని. దానికి శ్రీశ్రీ ఇలా అన్నాడు – "ఊరికే".
- ఒకనాటికవిద్దైనా రాయమని అడిగిన మిత్రుడితో ఇలాఅన్నాడు:"ఏ నాటికైనా రాస్తాను మిత్రమా"
- "వ్యక్తికి బహువచనం శక్తి"
- స్నేహితులతో కలిసి మద్రాసులో హోటలు కెళ్ళాడు. ఒకాయన అట్టు చెప్తానని అన్నాడు. దానికి శ్రీశ్రీ "అట్లే కానిండు" అన్నాడు.
- ఒకసారి అతనితో విసిగిన రచయిత ఇలా అన్నాడు "శ్రీశ్రీ నీ నిర్వచనాలు ఒట్టి విరేచనాలు " వెంటనే శ్రీశ్రీ "అవి(విరేచనాలు )నీ నోటెమ్మట రావటం నా అదృష్టం

**తెలుగు భాష, సాహిత్యం**

- తెలుగే మన జాతీయ భాష కావాలనేది నా అభిమతం. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదు. తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్.హాల్డేన్ అన్నారు. సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదన. దేశంలో హిందీ భాషదే మొదటిస్థానమయినా, ఆ భాష మాట్లాడే వాళ్ళంతా కలిపి నలభై శాతానికి మించరు. అంతేకాక హిందీ ఒక చిన్నచెట్టుకు పరిమితం! రెండవ భాష అయిన తెలుగు సుమారు ఆరుకోట్ల మంది ఆంధ్రులకు మాతృభాష! పైగా తెలుగువారు దేశమంతటా, అన్ని రాష్ట్రాలలోనూ వ్యాపించి ఉన్నారు.
- తెలుగు భాషకు కవిత్రయం తిక్కన, వేమన, గురజాడ.
- ముత్యాలలాంటి తెలుగక్షరాలంటూ లిపిమీద లేనిపోని సెంటిమెంట్లు పెట్టుకోవడం మాని రోమన్ లిపిలో(a,aa,i,ee ఈ విధంగా) తెలుగును నేర్పితే అప్పుడు మన దేశం ఆధునిక యుగం లోనికి ప్రవేశిస్తుందని నా నిశ్చితాభిప్రాయం. ప్రపంచ తెలుగుమహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని నేననుకుంటున్నాను. (ప్రజాతంత్ర (18.4.1976) "అనంతం" పేజీ196.)

**ప్రముఖుల అభిప్రాయాలు**

"మహాప్రస్థానం ఈ శతాబ్దంలో తెలుగులో వచ్చిన ఏకైక మహా కావ్యం" – పురిపండా అప్పలస్వామి

- "కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ" – చలం, యోగ్యతా పత్రంలో
- "కొవ్వొత్తిని రెండువైపులా ముట్టించాను. అది శ్రీశ్రీలా వెలిగింది" – పురిపండా అప్పలస్వామి
- "తెలుగు కవిత్వ చరిత్రలో తిరుగు లేని మలుపు మహాప్రస్థానం" – డా. పాపినేని శివశంకర్.
- *కనీసం వేయి సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు సాహిత్యంలో కవితను ఇలా నిర్వచించి,ఇంత కవితాత్మకంగా వర్ణించి, ఇంత అద్భుత సృష్టి చేసిన మరో కవి లేనే లేడు. ఇదే అతణ్ణి సాహితీ శిఖరాగ్రాన నిలిపింది* – బూదరాజు రాధాకృష్ణ

https://te.wikipedia.org/wiki/%E0%B0%B6%E0%B1%8D%E0%B0%B0%E0%B1%80%E0%B0%B6%E0%B1%8D%E0%B0%B0%E0%B1%80

శ్రీరంగం శ్రీనివాసరావు ప్రముఖ కవి. ఇతడు సినిమా రంగంలో మాటల, పాటల రచయితగాకూడా రాణించాడు. ఇతడు తెలుగులో మొట్టమొదటి డబ్బింగ్ సినిమా రచయిత. ఇతడు వ్రాసిన సినిమా పాటల పాక్షిక జాబితా:

| విడుదలైన సంవత్సరం | సినిమా పేరు | పాట పల్లవి | గాయకులు | సంగీత దర్శకుడు |
|---|---|---|---|---|
| 1950 | ఆహుతి | ఓ ప్రియబాలనురా నే మనజాలనురా | రావు బాలసరస్వతీ దేవి, ఘంటసాల | సాలూరు రాజేశ్వరరావు |
| 1950 | ఆహుతి | జనన మరణ లీల ప్రేమయే మృత్యుపాశమే | రావు బాలసరస్వతీ దేవి, ఘంటసాల | సాలూరు రాజేశ్వరరావు |
| 1950 | ఆహుతి | హంసవలె ఓ పడవా ఊగుచు రావే అలలమీద | రావు బాలసరస్వతీ దేవి, ఘంటసాల బృందం | సాలూరు రాజేశ్వరరావు |
| 1950 | ఆహుతి | ప్రేమయే జనన మరణ లీల | రావు బాలసరస్వతీ దేవి, ఘంటసాల | సాలూరు రాజేశ్వరరావు |
| 1950 | ఆహుతి | పున్నమి వచ్చినదీ పొంగినదీ జలధీ | రావు బాలసరస్వతీ దేవి, ఘంటసాల | సాలూరు రాజేశ్వరరావు |
| 1953 | కన్నతల్లి | ఇదే ఇదే సరాగం ఇదే కదా అనురాగం | కె.రాణి, ఎ.ఎం.రాజా | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1953 | కన్నతల్లి | ఎంత మంచిదానవోయమ్మ నీదెంత వింత విధాన | ఘంటసాల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1953 | కన్నతల్లి | ఎందుకు పిలిచావెందుకు ఈలవేసి సైగచేసి | పి.సుశీల, ఎ.ఎం.రాజా | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1953 | కన్నతల్లి | కొమ్మనే ముద్దుగుమ్మనే పరివంపు | పసుమర్తి కృష్ణమూర్తి,లలిత బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1953 | కన్నతల్లి | చూచావా ఆ చివరికదే నోచావా చేసిన త్యాగం తగిలిన | ఘంటసాల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1953 | కన్నతల్లి | దేగలాగ వస్తా తూరీగ లాగ వస్తా నే ఊగి తూగి వస్తా | కె.రాణి | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1953 | కన్నతల్లి | సాంబసదాశివ సాంబసదాశివ.. సారములేని | మాధవపెద్ది బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1953 | పెంపుడు | అందములన్ని నీవేరా | పి.లీల | సాలూరు |

| విడుదలైన సంవత్సరం | సినిమా పేరు | పాట పల్లవి | గాయకులు | సంగీత దర్శకుడు |
|---|---|---|---|---|
| | కొడుకు | ఆనందములన్ని మావేరా అపురూపంగా | | రాజేశ్వరరావు |
| 1953 | పెంపుడు కొడుకు | ఇంత దేశం ఇంత సౌఖ్యం కొందరికే సొంతమా ఎక్కడైనా | ఎ.ఎం.రాజా, జిక్కి | సాలూరు రాజేశ్వరరావు |
| 1953 | పెంపుడు కొడుకు | ఉన్నవారికే అన్ని సుఖాలు రయ్యో రయ్యో లేనివారి గతి ఈ లోకంలో | జిక్కి | సాలూరు రాజేశ్వరరావు |
| 1953 | పెంపుడు కొడుకు | చిన్నారి చిటిపాపా కన్నారి కనుపాప ఇన్నాళ్ళు పెరిగి ఈనాటితోనే | ఎ.పి.కోమల | సాలూరు రాజేశ్వరరావు |
| 1953 | పెంపుడు కొడుకు | నమో నమో మాతా నమో నమో మాతా నమో | మాధవపెద్ది బృందం | సాలూరు రాజేశ్వరరావు |
| 1953 | పెంపుడు కొడుకు | విరోధమేలనే సొగసులాడి ఇటు రావే నా సరైన జోడీ నీవే | ఎ.ఎం.రాజా | సాలూరు రాజేశ్వరరావు |
| 1953 | పెంపుడు కొడుకు | సన్నజాజి తోటల మల్లెపూల బాటల కోయిలే పాడుకదా కుహూ | జిక్కి | సాలూరు రాజేశ్వరరావు |
| 1953 | పెంపుడు కొడుకు | సరదాగా జల్సాగా అందరము మనమందరము ప్రతిరోజు | ఎ.ఎం.రాజా బృందం | సాలూరు రాజేశ్వరరావు |
| 1955 | ఆడబిడ్డ | గాలిమేడలేనా నా జీవితాశలు నా నోముల లోపమో | రావు బాలసరస్వతీ దేవి | టి.వి.రాజు |
| 1955 | ఆడబిడ్డ | రంగులు మార్చే రంగేళి హంగులు చేసే సింగారి | కె. రాణి, పిఠాపురం | టి.వి.రాజు |
| 1955 | కన్యాదానం | మురళీధరుని ముఖము కంటినే మది మురిసిపోయి | పి.లీల | నాగరాజయ్యర్, మాస్టర్ వేణు |
| 1955 | కన్యాదానం | వివేక మీయవే వినాయకా నవీన భావానంద నాయకా | | నాగరాజయ్యర్, మాస్టర్ వేణు |
| 1955 | బీదల ఆస్తి | రావో నా రాజా ఇదే ఇదే వేళ నీవు రాకుంటే నే తాళజాల | రోహిణి | టి.ఎ. కల్యాణం, నటరాజన్ |

| విడుదలైన సంవత్సరం | సినిమా పేరు | పాట పల్లవి | గాయకులు | సంగీత దర్శకుడు |
|---|---|---|---|---|
| 1957 | అక్కాచెల్లెళ్లు | అనురాగమే నశించి అవమానమే దహించి నవనీత | ఘంటసాల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1957 | అక్కాచెల్లెళ్లు | చాటేల ఓ చందమామ కనుచాటేల ఓ చందమామ నీ ఆటేల | పి.సుశీల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1958 | మాంగల్య బలం | ఆకాశవీధిలో అందాల జాబిలీ – వయ్యారి తారనుచేరి ఉయ్యాల లూగెనే సయ్యాటలాడెనే | ఘంటసాల, పి.సుశీల | మాస్టర్ వేణు |
| 1958 | మాంగల్య బలం | తెలియని ఆనందం నాలో కలిగినదీ ఉదయం పరవశమై ఆడేనా హృదయం | పి.సుశీల | మాస్టర్ వేణు |
| 1958 | మాంగల్య బలం | పెను చీకటాయే లోకం చెలరేగే నాలో శోకం విషమాయె మా ప్రేమా విధియే పగాయే | ఘంటసాల, పి.సుశీల | మాస్టర్ వేణు |
| 1958 | మాంగల్య బలం | వాడిన పూలే వికశించెనే చెర వీడిన హృదయాలు పులకించెనే | ఘంటసాల, పి.సుశీల | మాస్టర్ వేణు |
| 1958 | మాంగల్య బలం | హాయిగా ఆలూమగలై కాలం గడపాలి వేయేళ్ళు మీరనుకూలంగా ఒకటై బతకాలి | పి.సుశీల, ఉడుతా సరోజిని | మాస్టర్ వేణు |
| 1961 | ఇంటికి దీపం ఇల్లాలే | వినుము చెలి తెలిపెదనే పరమరహస్యం అది మరి ఎవరు | పి.సుశీల | ఎమ్మెస్ విశ్వనాథన్, రామమూర్తి |
| 1961 | పెండ్లి పిలుపు | తెలుసుకో ఓ ఓ జవరాలా అలుకతో నో నో అనుటేల | పి.బి.శ్రీనివాస్ | కె. ప్రసాదరావు |
| 1961 | భార్యాభర్తలు | జోరుగా హుషారుగా షికారు పోదమా, హాయిహాయిగా తీయతీయగా | ఘంటసాల | సాలూరు రాజేశ్వరరావు |

| విడుదలైన సంవత్సరం | సినిమా పేరు | పాట పల్లవి | గాయకులు | సంగీత దర్శకుడు |
|---|---|---|---|---|
| 1961 | భార్యాభర్తలు | మధురం మధురం ఈ సమయం ఇక జీవితమే ఆనందమయం | ఘంటసాల, పి.సుశీల | సాలూరు రాజేశ్వరరావు |
| 1961 | భార్యాభర్తలు | ఏమని పాడెదనో ఈ వేళ, మానసవీణ మౌనముగా నిదురించిన వేళా | పి.సుశీల | సాలూరు రాజేశ్వరరావు |
| 1961 | వెలుగునీడలు | ఓ రంగయో పూలరంగయో ఓరచూపు చాలించి సాగిపోవయో | ఘంటసాల, పి.సుశీల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1961 | వెలుగునీడలు | కలకానిది విలువైనది బ్రతుకు కన్నీటి ధారలలోనే బలి చేయకు | ఘంటసాల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1961 | వెలుగునీడలు | పాడవోయి భారతీయుడా, ఆడిపాడవోయి విజయగీతికా నేడే స్వాతంత్ర్యదినం, వీరుల త్యాగఫలం | ఘంటసాల, పి.సుశీల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1961 | వెలుగునీడలు | హాయి హాయిగా జాబిల్లి తొలిరేయి వెండి దారాలల్లి మందుజల్లి నవ్వసాగే ఎందుకో | ఘంటసాల, పి.సుశీల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1961 | వెలుగునీడలు | చిట్టీపొట్టీ చిన్నారి పుట్టినరోజు, చేరి మనం ఆడేపాడే పండుగరోజు | పి.సుశీల, స్వర్ణలత | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1961 | వెలుగునీడలు | చల్లని వెన్నెల సోనలు, తెల్లని మల్లెల మాలలు, మా పాపాయి బోసినవ్వులే మంచి ముత్యముల వానలు | పి.సుశీల, జిక్కి | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1966 | శ్రీమతి | తమాషాలకే కోపాలా బావా కులాసాల వేళా రోషాలు | ఎస్.జానకి | శ్రీ నిత్యానంద్ |
| 1967 | భువనసుందరి కథ | ఎవరికైనా ఎన్నడైన తెలియరానిది దైవము ఏది ఎందుకు ఎటుల | ఘంటసాల | ఘంటసాల |
| 1968 | పంతాలు | ఇనుకోరా ఇనుకోరా ఈ మల్లన్న | ఘంటసాల | పెండ్యాల |

| విడుదలైన సంవత్సరం | సినిమా పేరు | పాట పల్లవి | గాయకులు | సంగీత దర్శకుడు |
|---|---|---|---|---|
| | పట్టింపులు | మాటే ఇనుకోరా | | నాగేశ్వరరావు |
| 1968 | పంతాలు పట్టింపులు | ఆటా పాటల కృష్ణు డెంతవాడే యశోదా నీకొడుకు | ఎస్.జానకి, ఎల్.ఆర్.ఈశ్వరి | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1968 | పంతాలు పట్టింపులు | తైయ్యతై తైయ్యతై ..నమో నమో నటరాజా | బి.గోపాలం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1968 | పంతాలు పట్టింపులు | నాగరికత లేనిదానా నాజూకే లేనిదాన | పి.సుశీల, ఎస్.జానకి బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1968 | పంతాలు పట్టింపులు | నేటిదా ఒక నాటిదా సిరులకొరకు సాగేటి పోటి దేవ దానవుల | పి.సుశీల, బి.గోపాలం బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1968 | పంతాలు పట్టింపులు | పరువపు సొగసరి పిలిచే (అగజానన పద్మార్కం పద్యం తో ) | పి.సుశీల, బి.గోపాలం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1968 | పంతాలు పట్టింపులు | రామ రామ శ్రీరామ దయామయ రాక్షస భంజన | పట్టాభి బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1969 | మనుషులు మారాలి | చీకటిలో కారుచీకటిలో కాలమనే కడలిలో శోకమనే పడవలో ఏదరికో ఏదెసకో | ఘంటసాల | కె.వి.మహదేవన్ |
| 1969 | మనుషులు మారాలి | తూరుపు సింధూరపు మందారపు వన్నెలలో ఉదయరాగం హృదయరాగం | ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల | కె.వి.మహదేవన్ |
| 1969 | మనుషులు మారాలి | పాపాయి నవ్వాలి పండుగే రావాలి మా యింట కురవాలి పన్నీరు | ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల | కె.వి.మహదేవన్ |
| 1969 | మనుషులు మారాలి | అమ్మా అమ్మా కనుమూశావా .. మోసం ద్వేషం నిండిన లోకం | ఘంటసాల | కె.వి.మహదేవన్ |
| 1969 | మనుషులు మారాలి | చీకటిలో కారు చీకటిలో కాలమనే కడలిలో శోకమనే పడవలో | ఘంటసాల | కె.వి.మహదేవన్ |
| 1969 | మనుషులు | మారాలి మారాలి మనుషుల | ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం | కె.వి.మహదేవన్ |

| విడుదలైన సంవత్సరం | సినిమా పేరు | పాట పల్లవి | గాయకులు | సంగీత దర్శకుడు |
|---|---|---|---|---|
| | మారాలి | నడవడి మారాలి తరతరాలుగా | | |
| 1969 | మనుషులు మారాలి | సత్యమే దైవమని అహింసయే పవిత్ర ధర్మమని (పద్యం) | ఘంటసాల | కె.వి.మహదేవన్ |
| 1970 | శ్రీదేవి | గుండుమల్లె చెండుచూసి గుండెలోనే పొంగురేపి | జి.కె.వెంకటేష్, రమోలా | జి.కె.వెంకటేష్ |
| 1976 | కొల్లేటి కాపురం | ఇద్దరమే మనమిద్దరమే ఇద్దరమే | ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1976 | కొల్లేటి కాపురం | అంబా పరాకు దేవి పరాకు | గోపాలం, ఎస్.కె.రవి, సి.విజయలక్ష్మి బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1976 | కొల్లేటి కాపురం | ఇదేనండి ఇదేనండి భాగ్యనగరం ముప్పేటల తెలుగువారి | గోపాలం, ఎస్.జానకి | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1976 | కొల్లేటి కాపురం | ఎల్లారే నల్లమాను హైలెస్సా | ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, అనుపమ, విల్సన్ బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1976 | కొల్లేటి కాపురం | ఏలేమాలి ఏటిమీన ఓరుగాలి | ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, విల్సన్, సి.విజయలక్ష్మి బృందం | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1976 | కొల్లేటి కాపురం | చీలిపోయెను మనసులు చెదరి పోయెను ( పద్యం ) | పూర్ణచంద్రరావు | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1976 | కొల్లేటి కాపురం | తప్పు తప్పు తప్పు అదిగో అదే తప్పు | ఎస్.జానకి, ఎస్.కె.రవి | పెండ్యాల నాగేశ్వరరావు |
| 1976 | కొల్లేటి కాపురం | నాచు కప్పియు రామ్యమే నళిన ( పద్యం ) | పూర్ణచంద్రరావు | పెండ్యాల నాగేశ్వరరావు |


నువ్వు రోజూ
అబద్ధం ఆడితే,
అది నిన్ను
రేపు కూడా
అబద్ధం ఆడవలసిన
దుస్థితికి తెస్తుంది.
-శ్రీశ్రీ
JnanaKadali


కర్షక వీరుల కాయం నిండా
కాలువకట్టే ఘర్మజలానికి,
ఘర్మజలానికి,
ధర్మజలానికి,
ఘర్మజలానికి ఖరీదు లేదోయ్!


www.LegendDetails.Blogspot.Com
ఏ దేశ చరిత్ర చూసినా...
ఏమున్నది గర్వకారణం..,
నరజాతి చరిత్ర సమస్తం...
పరపీడన పరాయణత్వం.
LegendDetails.Blogspot.Com


తలవంచుకు
వెళిపోయావా నేస్తం!
సెలవంటూ ఈ
లోకాన్ని వదిలి...
శ్రీ శ్రీ కవితలు
పార్ట్ #8


న్యాయం గెలుస్తుందన్న మాట నిజమే
కాని గెలిచిందంతా న్యాయం కాదు
శ్రీ శ్రీ -
www.QuotesGardentelugu.in


చలం "యోగ్యతా పత్రం"
కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ
ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ
శ్రీశ్రీ మహాప్రస్థానం